## కొండగట్టులో వైభవంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం



2లో...


# కరీంనగర్ వార్త

ఆదివారం 15, జనవరి 2023 | 16 పేజీలు


# సంక్రాంతి సందడి

## నేడు మకర సంక్రాంతి

## ఘనంగా భోగి వేడుకలు

## ముంగిళ్లలో రంగవల్లుల కళకళలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ముత్యాల ముగ్గులు, రత్నాల గొబ్బెమ్మలు పతంగుల హంగామా, గంగిరెద్దుల కోలాహలం, హరిదాసు కీర్తనలతో సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మూడు రోజుల సంక్రాంతి పర్వదినంలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణాలతో పాటు పల్లెల్లోని ఆయా ఆలయాల్లో వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సూర్యుడు భూమధ్య రేఖకు దిగువన ఉన్న దక్షిణాయనం ముగించుకొని మకర రాశిలోకి ప్రవేశిస్తూ ఉత్తరాయణం ప్రారంభించే పుణ్యకాలంలో మకర సంక్రాంతిని జరుపుకోవడం సాంప్రదాయం.



వివరాలు 2లో..






# రైతులది సెంటు భూమి పోనివ్వను

16లో...

- మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు చేయిస్తా
- ఎమ్మెల్యేగా నేనే భాద్యత వహిస్తా
- అవసరమైతే ప్రభుత్వ భూముల్ని ప్లాన్‌లో చేరుస్తా
- ఉనికి కోసమే ప్రతిపక్షాల ఆరాటం
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ మాస్టర్‌ప్లాన్‌తో ఏ ఒక్క రైతుకు నష్టం కలుగకుండా చూస్తానని, ముసాయిదా రద్దు చేయిస్తానని, రైతులది సెంటు భూమి పోనివ్వనని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.









# జాబ్స్ మాఫియాలో సూత్రదారులెవరు..?



16 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) జాబ్స్ మాఫియాలో అసలు సూత్రదారులు ఎవరు? పాత్రదారులు ఎవరు అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారంలో కాంట్రాక్టు కార్మికుల నియామకం కోసం జరిగిన కార్మికుల ఎంపిక విషయంలో అనేక మంది నిరుద్యోగుల నుంచి ఉద్యోగాల పేరుతో ఈ కుంభ కోణం జరిగింది. ఈ ఉద్యోగం పేరుతో ఒక్కొక్క యువకుని నుంచి కనీసం 5లక్షల రూపాయల నుంచి 10లక్షల రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తోంది.

చనిపోయిన హరీష్ కుటుంబానికి అందని సహాయం

సచ్చి బతికిన శ్రీనివాస్‌కు నయా పైసా ఇవ్వలేదు

అన్నమో రామచంద్ర అంటూ అంగలారుస్తున్న బాధిత కుటుంబాలు




# కొండగట్టులో వైభవంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం





మొదటి పేజీ తరువాయి...

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీ గోదా రంగనాయకుల వారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈవో వెంకటేష్, ట్రస్ట్ చైర్మన్ మారుతిల ఆధ్వర్యంలో గోదా రంగనాయకుల వారి ఉత్సవ మూర్తులను, పట్టువస్త్రాలు తలంబ్రాలతో అర్చకులు ఊరేగింపుతో ఆలయంలో కనుల పండుగగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక ప్రతిష్ఠించిన అనంతరం వేద పండితులు, ఆలయ అర్చకులు మంత్రోచ్ఛరణల మధ్య గోదా రంగనాయకుల వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు గోదారంగ నాధుల వారి దర్శనం కల్పించారు. అంతేకాకుండా ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా గ్రామానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్, కొండగట్టు ఆలయ ట్రస్ట్ చైర్మన్ మారుతి, ఆలయ ఇన్స్పెక్టర్ జెమిని శ్రీనివాస్, సూపరింటెండెంట్ సునీల్, సంపత్‌లతో పాటు అర్చకులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందడి

మొదటి పేజీ తరువాయి...

ప్రతి ఇంటా ఉదయాన్నే రేగుపళ్ళు, నువ్వులు కలిపిన నీళ్లతో అభ్యంగన స్నానం చేసి ఇష్ట దేవతలను పూజించడం ఆనవాయితీగా లోగిళ్లల్లో శోభాయమానంగా రంగవల్లులు తీర్చిదిద్ది పౌష్యలక్ష్మిని అపూర్వంగా స్వాగతించారు. శాస్త్రీయంగా ఆవుపేడతో కలిపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసి వాటిలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచారు. గొబ్బెమ్మల చుట్టూ పూలు, రేగిపళ్లు, నవధాన్యాలను పసుపు, కుంకుమలు వేసి పూజించారు. కొత్త ధాన్యాలతో చేసిన పిండివంటలను ఆరగించడం ఈపండుగ ప్రత్యేకత.

**భోగి పండుగ విశిష్టత :** భోగి పండుగ సందర్భంగా సాయంత్రం చిన్న పిల్లలందరికీ భోగిపళ్లు పోయడం సాంప్రదాయం.ఆయా ప్రాంతాల్లో చాటాచోట్ల ఇలాంటి ద్రవ్యాలు కనిపించాయి.సూర్యుడికి ఇష్టమైన రేగుపళ్లను వైద్యపరంగా రేగుపండ్లకు ప్రత్యేక స్థానం ఉంది.నేత్ర,జీర్ణ సంబంధమైన సమస్యలు నివారిస్తాయి.అందుకే భోగినాడు పదేళ్లలోపు పిల్లల తలపై రేగిపళ్లు చిల్లర నాణేలు పాలకాయలు పోస్తారు.ఇలా చేస్తే వారు దీర్ఘాయుష్మంతులవుతారని నమ్మకం.సంక్రాంతి పర్వదిన వేళ ముంగిట్లో రథ ముగ్గు,రంగవల్లులను తీర్చిదిద్దారు.రథం ముగ్గు ద్వారా సూర్య భగవానున్ని స్వాగతిస్తున్నట్లు మన పూర్వీకుల విశ్వాసం.కొత్తవరి అన్నం పొంగలి చేసి ఆరగించడం ఈపర్వం విశిష్టత.కొత్త అల్లుళ్లు సంక్రాంతి పర్వదినం ముత్తయిదువలు సంక్రాంతి నోములు నోముకుంటారు.మరుసటి రోజు ఇరుగు పొరుగు వారికి నమ్మకం నోములు వాయినంగా ఇచ్చిపుచ్చుకుంటారు. పట్టణాల్లో రంగులు సంక్రాంతి నోముల సందడి గరిక,ఆవుపేడ, నవధాన్యాలు, బంతిపూలు సైతం విక్రయిస్తారు.పల్లె,పట్టణవాసులతో సంక్రాంతి భోభను సంతరించుకుంటుంది.వైభవంగా భోగి పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు.అలాగే ముగ్గులు మన సంస్కృతి సాంప్రదాయాలను అతీతంగా మకర సంక్రాంతి మనకు ముగ్గుల పండుగ ఇంటి ముందు ముగ్గులు వేసే ఆచారం పూర్వకాలం నుంచే ఉంది.ఉదయాన్నే నిద్రలేచి ముంగిట్లో ముగ్గులు వేయడం తెలుగు రాష్ట్రాల్లో భారతీయ హిందువులందరికీ దినచర్య.ముగ్గులు అష్టలక్ష్ములకు స్వాగతం పలకడానికి ముంగిట్లో అలంకరించిన ముగ్గులే మన సాంప్రదాయం.

# జమ్మికుంటలో ఘనంగా భోగి సంబరాలు

**- ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలి**
**- మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి**





**జమ్మికుంట, ప్రభాత వార్త:** ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో శనివారం ఉదయం వాకర్స్ మధ్య మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి మాట్లాడుతూ.... భోగి సంబరాలలో తాటి కమ్మలు, పాత కట్టెలు, పేడ, నవ ధాన్యాలు, కుంకుమ, పసుపు, కొబ్బరికాయాలు సంబంధించినటువంటి ఆనవాయులతో పెద్దలు ఏ విధంగా అయితే భోగి మంటలు నిర్వహించారో అదే విధంగా మళ్ళీ మర్చిపోకూడదనే ఉద్దేశ్యంతో అనవాయులతో ప్రతి ఒక్కరు మన సాంప్రదాయాన్ని మర్చిపోవద్దని కోరారు. భోగి పండుగ సంబరాలను ముందు ముందు ఈ విధంగానే జరుపుకోవాలని వాకర్స్, యువకుల మధ్య జరపడంతో వాకర్స్, యువకులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు భాస్కర్, హుస్సేన్, టిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలతోనే ఆరోగ్యం

**గార్ల, జనవరి14 ప్రభాతవార్త:**

గర్భిణీస్త్రీలు సాధారణ ప్రసవాలతోనే భవిష్యత్‌లో బిడ్డ తల్లి ఆరోగ్యంగా ఉంటారని సిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ టి.రాజేష్ సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పుల్లూరు గ్రామానికి చెందిన అంబటి హారిక అనే గర్భిణీకి వైద్యులు సాధారణ డెలవరి నిర్వహించి పండంటి బిడ్డను ప్రసవించింది. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతు పుల్లూరు సెంటర్‌లో వైద్యచికిత్సలు పొందుతుండగా ఆసుపత్రిలో సాధారణడెలవరి నిర్వహించడం జరిగిందని పాప, తల్లి సురక్షితంగా ఆరోగ్యంగా ఉన్నారని సూచించారు. కార్పోరేట్ ఆసుపత్రులలో వేలరూపాయలు ఖర్చువేయక ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. సాధారణ ప్రసవాలతోనే ఆరోగ్యంగా ఉంటారని, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# గ్రామీణ క్రీడలకు త్రాష ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**





**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి14 ప్రభాతవార్త :**

ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడ ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తెలిపారు. శనివారం మండలంలోని చాగల్లు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కడియం ఫౌండేషన్ సహకారంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 15వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలనే తలంపుతో సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని క్రీడాకారులను క్రీడల ద్వారా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. సీఎంను ఆదర్శగా తీసుకుని కడియం ఫౌండేషన్ సహకారంతో ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే కబడ్డీ క్రీడాపోటీలకు ఫౌండేషన్ ద్వారా సహకారం అందించడం జరిగిందన్నారు. గ్రామీణ క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం ఈ క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కబడ్డీ క్రీడలు నిర్వహించడానికి స్వాగత్ యూత్‌సభ్యులు, జిల్లా అసోసియేషన్ సభ్యులు, స్వాగత యూత్ సభ్యులు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ఇదే విధంగా కబడ్డీ క్రీడలను ముందుకు తీసుకుపోవాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి లక్షరూపాయల నగదుతోపాటు షీల్డ్‌ను తిమ్మంపేట, రెండవ బహుమతి 50వేల నగదుతోపాటు షీల్డ్‌ను జ్యోతిక్లబ్ కైవసం చేసుకున్నారు. మూడవ బహుమతి 30వేలు సంకల్ప్‌క్లబ్, నాల్గవ బహుమతి రూ.20వేలు నవశక్తిక్లబ్, ఐదవ బహుమతి 15వేలు జెఎన్ఎస్‌హన్మకొండ, ఆరవ బహుమతి 10వేలు నాగారం, ఏడవ బహుమతి ధర్మసాగర్ జట్టు బహుమతులు గెల్చుకున్నారు. బెస్ట్ రైడర్‌గా సాయినాథ్, బెస్ట్ డిఫెండర్‌గా రమేష్‌బహుమతులు గెల్చుకున్నారు. కార్యక్రమంలో ఎడవెల్లి కృష్ణారెడ్డి, బెలిదె వెంకన్న, మారజోడు రాంబాబు, ఎల్ల వెంకటస్వామి, రజాక్‌యాదవ్, తీగల కరుణాకర్‌రావు, అన్నం బ్రహ్మారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, పోగుల సారంగపాణి,తోటకూరి గట్టయ్య, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బూర్ల శంకర్, దోమల ప్రభాకర్, కోతిరాములు, ఎలమకంటి నాగరాజు, హఫీజ్, జీడిప్రసాద్, చింతకింది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పనికర క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన రేవూరి

**నెక్కొండ, జనవరి, 14, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం పనికర గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో కీర్తిశేషులు బందారు నితీష్‌కుమార్, జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న పనికర క్రికెట్ టోర్నమెంట్ 2023 నర్సంపేట మాజీ శాసన సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులకు క్రికెట్ కిట్‌ని అందించి ప్రోత్సహించారు. అనంతరం టోర్నమెంట్‌కు సహకరించిన దాతలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేవూరి మాట్లాడుతూ క్రీడలతో చక్కటి ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసంతో ఉంటారని. ప్రతి ఒక్కరు ఏదో ఒక ఆటలో ప్రావీణ్యతను కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నిత్యం పని ఒత్తిడిలో ప్రస్తుతం ప్రజలు ఉంటున్నారన్నారని వారికి మానసిక ప్రశాంతతో పాటు ఉత్సాహంగా ఉండేందుకు ఆటలు ఉపయోగపడుతాయన్నారు.



# కళాకారులకు సిఎం కెసిఆర్ తగిన ప్రోత్సాహం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త:*
తెలంగాణలోని కళాకారులకు సిఎం కెసిఆర్ తగిన ప్రోత్సాహం అందిస్తున్నారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం నియోజక వర్గ కళాకారులను ప్రోత్సహించేందుకు పలు పోటీలు, కార్యక్రమాలను నిర్వహి స్తున్నా మని ఆయన చెప్పారు. విజయమ్మ ఫౌండేషన్ సహకారంతో, సాత్విక్ డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు, డ్యాన్స్ మాస్టర్ వడ్లూరి



సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సంక్రాంతి సాంస్కృతిక సంబురాలు 2023 అవార్డ్స్, నృత్య పోటీల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. డ్యాన్స్ మాస్టర్లను సన్మానించారు. ఈ ప్రాంత కళాకారులు మరింత ప్రతిభతో రాణించి, రామగుండంకు కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో నాయకులు తానిపర్తి గోపాల్ రావు, నారాయణదాసు మారుతి, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, నూతి తిరుపతి, ఈర్ల అయిలయ్య, కళా సంఘాల బాధ్యులు మేజిక్ రాజా, కనకం రమణయ్య, వాసు, సోగాల వెంకటి, కాసిపాక రాజమౌళి, ఉమా మహేశ్వర్, డాన్స్ మాస్టర్లు తదితరులున్నారు.

## 6వ వార్డుకు అభివృద్ధి నిధులు మంజూరు

**- మున్సిపల్ కౌన్సిల్ జిల్లా చైర్మెన్ వడ్లూరి గంగరాజు**

*చొప్పదండి ప్రభాతవార్త:*



పట్టణంలోని ఆరవ వార్డుకు చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అభివృద్ధి నిధులను మంజూరు చేశారని మున్సిపల్ ఫోరం కౌన్సిల్ జిల్లా చైర్మెన్ వడ్లూరి గంగరాజు తెలిపారు. ఆరవ వార్డు పరిధిలో విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి నాలుగు లక్షలు, గాంధీనగర్ కమ్యూనిటి హాల్ నిర్మాణం పూర్తిచేసేందుకు ఐదు లక్షలు కేటాయించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి వడ్లూరి శోభన్‌బాబు, నాయకులు వడ్లూరి వెంకటస్వామి, వడ్లూరి శ్రీనివాస్, కల్లెపెల్లి యవాన్, వడ్లూరి జాని, కోదాటి రాజయ్య, కల్లెపెల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు

*రామడుగు ప్రభాతవార్త:*



మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారంముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగు రంగులముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి చుక్క పూజ, ద్వితీయ బహుమతి కచ్చు హేమలత, తృతీయ బహుమతి కడారి పూజ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎడవెల్లి నరేందర్ రెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, కెవైసిఎస్ అధ్యక్షులు ముత్త నరేష్, ఉపాధ్యాక్షులు గుంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న ఏసుక్రీస్తు వాగ్దాన పండుగ

*చొప్పదండి ప్రభాతవార్త:*



పట్టణంలోని జిఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 16న ఏసుక్రీస్తు వాగ్దాన పండుగను నిర్వహిస్తున్నట్లు హోలిఫెలోషిప్ చర్చ్ వ్యవస్థాపక దైవజనులు బిషప్ డా. గుండేటిశాంతికుమార్ ఆగ్నెస్ వయోలా తెలిపారు. అంతర్జాతీయ క్రైస్తవ బోధకుడు ఆర్చీ బిషప్ డా. థామస్ రాష్ట్ర సాంఘిక శాఖ సంక్షేమ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్, చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అతిథులుగా హాజరౌతారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా క్రైస్తవ విశ్వాసులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఐదు గ్రామాల్లో తొలిపొద్దు

**-- ముగ్గులతో స్వాగతం పలికిన ప్రజలు**

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్ తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఐదు గ్రామాల్లో పర్యటించారు. పండుగ రోజు సైతం ప్రజాసేవే లక్ష్యంగా తొలిపొద్దు పర్యటనలో భాగంగా ఆయన పొరండ్ల, మన్నెంపల్లి, మల్లాపూర్, పోలంపల్లి, నర్సింహుల పల్లి గ్రామాల్లో ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు విస్తృతంగా పర్యటించారు. ప్రజలు సంక్రాంతి ముగ్గులతో ఘన స్వాగతం పలికారు. రసమయన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ అందమైన ముగ్గులు వేసి ఘన స్వాగతం పలికి తమ అప్యాయతను చాటుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్ళి కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రజలతో మమేకమవుతూ గ్రామాల అభివృద్ధి చర్చిస్తూ వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. సిఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే తమ తొలిపొద్దు పర్యటన కొనసాగించారు.

## ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను ఉపయోగిస్తే చట్ట ప్రకారం చర్యలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*
సంక్రాంతి పండుగకు గాలి పటాలతో పాటు పక్షులను ఎగరనిద్దామని చైనా మంజాతో తలెత్తే అనర్థాలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశించారని సిఐ కిశోర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ గాలి పటాలు ఎగరడం కోసం వినియోగించే మాంజా పూత పూసిన నైలాన్,సింథటిక్ దారాలు పక్షులకు,పర్యావరణానికి,మనుషులకు హాని చేస్తాయని అన్నారు.జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నిషేదించడం జరిగిందని,ఈ యొక్క చైనా మాంజాను నిల్వచేసిన,రవాణా చేసిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ యొక్క చైనా మాంజాను ఎవరైనా తయారుచేసిన,లేదా అమ్మినా,రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు



గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలిపాలని సూచించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత అధికారులు గాలి పటాలు అమ్మే దుకాణాలను తనిఖీ చేయడం జరిగిందని,కొన్ని దుకాణాలలో చైనా మాంజా దారాలు దొరికిందని వాటిని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతుల పంపిణి

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కాట్నపల్లి అనుబంధ గ్రామమైన మల్లన్నపల్లిలో అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలోనిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ అద్యక్షులు గ్రామ ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడంద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలనుబావితరాలకు అందించినట్లు అవుతుందని అలాగే గ్రామాల్లో ప్రజల మద్యన ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించినఅంబేద్కర్ సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, మాజీ ఎంపిటిసి గాజంగి రాములు, సింగిల్ విండో డైరెక్టర్ దుర్గం పద్మ, నాయకులు భక్త కుమార్, దుర్గం సర్వయ్య, బండారి స్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భక్త సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దుర్గం చరణ్‌తేజ్, కోశాధికారి బండారి సంపత్, గొల్లె సంపత్, జాడి రాజు, బండారి వినోద్, బండారి రాజేష్, దూట వంశీ, విఘ్నేష్, దుర్గం ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ సంక్రాంతి సంబరాలు

*జగిత్యాల,ప్రభాతవార్త :*



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భోగి సంక్రాంతి పండుగల సంబరాలను నేతాజీ కళాశాల ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అంబుడ్స్ మెన్ అధికారి కె.కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిల్ చైర్మన్ జిఆర్.దేశాయ్‌లు,సభాధ్యక్షులుగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ వ్యవహరించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో కళాకాంతులను నింపే పండుగ సంక్రాంతి అని అన్నారు.వయోధికులకు భరోసా కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్రాంతి కానుకగా వయోవృద్ధుల సంరక్షణ చట్టంలో సవరణలు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసిఆర్‌కు,రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.గత రెండు రోజులుగా వివేకానంద స్టేడియంలో ముగ్గుల పోటీలు,పతంగుల పోటీలు,టీఎన్జీవో భవన్‌లో చదరంగం,చెస్ పోటీలు నిర్వహించారు.ప్రథమ,ద్వితీయ,తృతీయ,కన్సోలేషన్ బహుమతులు పొందిన సీనియర్ సిటిజన్ల మహిళలకు మాజీ మున్సిపల్ చైర్మన్ జిఆర్ దేశాయ్,జిల్లా అంబుడ్స్‌మెన్ అధికారి కృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్,సహాయ అధ్యక్షులు పిసి హన్మంతరెడ్డి,రఘుపతి,మహిళా కార్యదర్శి కరుణ, నాయకులు వి.ప్రకాష్, పూసాల అశోక్‌రావు,సత్యనారాయణ,ఎండి యాకూబ్, హన్మండ్లు, పబ్బా శివానందం,రాజ్‌మోహన్,వేణు గోపాల్‌రావు, ఉప్పుగళ్ల మురళీధర్,జిల్లా,డివిజన్ మండలాల,గ్రామా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపు కోరుతూ నాయకుల పూజలు

***రామగిరి, జనవరి14, ప్రభాతవార్త***

వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోరుతూ ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్య నారాయణ గౌడ్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలను అంతర్వేది లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శనివారం నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని అంతర్వేది లక్ష్మినరసింహస్వామి దర్శనంకు నాయకులు వెళ్లారు. ఈక్రమంలో అంతర్వేది లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న వారు



బీఆర్ఎస్ గెలుపుకోరుతూ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఇటీవలే జాతీయ పార్టీగా బీఆర్ఎస్ పార్టీ అవతరించిందని ఈక్రమంలో ఆంధ్రాలో కూడా పార్టీని బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఈక్రమంలో నాయకులను కూడ కడుతున్న బీఆర్ఎస్ పార్టీ వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో బీఆర్ఎస్ పార్టీ అధిక స్థానాలను గెలువాలని అంకాక్షించారు. ఈకార్యక్రమంలో కామాన్‌పూర్ మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, బొనగాని అనిల్, సంతోష్ రెడ్డి, సురేష్, తదితరులున్నారు.

## క్రీడాకారులకు వాలీ బాల్స్‌లు పంపిణీ చేసిన బొద్దుల

***సుల్తానాబాద్, ప్రభాతవార్త :***



సుల్తానాబాద్ మున్సిపల్ పరిథిలోని వాలీబాల్ క్రీడాకారులకు జూలపల్లి జడ్పిటీసీ కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్ సూచన మేరకు కేసీఆర్ సేవా దళం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి దండే వెంకన్న పటేల్, చాతల్ల కాంతయ్య ఆధ్వర్యంలో క్రీడాకారులకు వాలీబాల్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణం క్రీడాకారులకు పుట్టినిల్లు అని సుల్తానాబాద్ నుండి ఎంతోమంది క్రీడాకారులు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. అతి త్వరలో పెద్దపల్లి జిల్లాలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంటును జిల్లా హెడ్ క్వార్టర్‌లో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు బొద్దుల లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్‌క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, కుమార్ కిషోర్, బొద్దుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అఖిల పక్షం నుంచి వైదొలిగిన గుమ్మడి

**- మలుపు తిరుగనున్న ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల ఉద్యమం ?**

**- భాజాపా మినహా వైదొలిగిన అఖిల పక్షం సభ్యులు**

***గోదావరిఖని, ప్రభాతవార్త.***



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితుల అఖిల పక్షం కమిటీ నుంచి సభ్యులందరూ వైదొలిగారు. ఇప్పటికే అఖిల పక్షం కమిటీలోని సభ్యులు సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తదితరులు అఖిల పక్షం నుంచి వైదొలిగారు. ఇక మిగిలింది కాంగ్రెస్ పార్టీ, భాజాపా పార్టీ సభ్యులు మాత్రమే మిగిలారు. ఇక ఈ మిగిలిన అఖిల పక్షం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, ఐఎన్‌టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి గుమ్మడి కుమారస్వామి కూడా వైదొలగడంతో అఖిల పక్షం కమిటీ ఒక్క భాజాపా సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య మాత్రమే ఉన్నారు. ఇక ఈ పరిణామం ఎటూ దారి తీస్తుందోనని పలువురు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇది ఇలా ఉండగా గుమ్మడి కుమారస్వామి శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో వైదొలుగుతున్నట్లు ప్రకటించడానికి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం జరగకుండా కొందరు అడ్డుకున్నారని గుమ్మడి తెలిపారు. అయితే ఆ తరువాత గుమ్మడి కుమారస్వామి తన అభిప్రాయాలను సాయంత్రం వెల్లడిచారు. అఖిల పక్షం నుంచి వైదొలిగారు. ఇక ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల పోరాటం మలుపు తిరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయానికి విరాళం

***చొప్పదండి ప్రభాతవార్త:***

పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణ అభివృద్ధికి విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం



మండల పరిధిలోని నందిమేడారం గ్రామానికి చెందిన పెంచికల చంద్రకళ సత్యనారాయణ దంపతులు విరాళాన్ని అందించారు. ఈ మేరకు 11116 రూపాయలను ఆలయ కమిటి నిర్వహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చొప్పదండిలోని జ్ఞాన సరస్వతి ఆలయం రాష్ట్ర చరిత్రలో నాల్గవ ఆలయంగా పేరెన్నికబడుతుందని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేది ఉందని దాతలుసహకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ ఆలయంలో జ్ఞాన సరస్వతి ఆలయంతోపాటు ఉప ఆలయాలుగా లక్ష్మిదేవి, లలితదేవి, వినాయకుడు, పంచముఖ ఆంజనేయస్వామి, మానసదేవి ఆలయాలను నిర్మించామని తెలిపారు. భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, సంబోజి శేఖర్, పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, శ్రీ బాష్యం నవ్యకుమార్, తిప్పర్తి శ్రీనివాస్, కుర్మచలం రత్నాకర్, తదితరులు పాల్గోన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి 3.30 కోట్లు నిధుల మంజూరు

***కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:***



కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఎంతో కృషి చేశారని ఎంపీపీ తోట నారాయణ అన్నారు. ఈ మేరకు విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ నియోజకవర్గంలోని పట్టణలతో పాటు గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారన్నారు. కోరుట్ల మండలంలోని అయా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు రూ. 3.30కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. మండలంలోని అయిలా పూర్ రూ. 30లక్షలు, పైడిమడుగు రూ. 25లక్షలు, మోహన్ రావుపేట రూ. 25 లక్షలు, జోగిన్‌పల్లికి రూ. 20లక్షలు, వెంకటాపూర్ రూ. 20 లక్షలు, చిన్నమెట్‌పల్లి రూ. 20లక్షలు, మాదాపూర్ రూ. 20లక్షలు, సంగెం రూ. 20లక్షలు, నాగులపేట రూ. 20లక్షలు, గుమ్లాపూర్ రూ. 45లక్షలు, యూసుఫ్ నగర్ రూ. 20లక్షలు, తిమ్మయ్య పల్లె రూ. 20లక్షలు, ధర్మారం రూ. 20లక్షలు, కల్లూర్ రూ. 15 లక్షలు, సర్పరాజ్‌పూర్ రూ. 10లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ నిధుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లాపూర్‌లో ఐమాక్స్ లైట్‌ల ఏర్పాటు

***మల్లాపూర్ - ప్రభాతవార్త :***

మల్లాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఐమాక్స్ లైట్‌లను శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి శ్రీనివాస్‌రెడి ్డ మాట్లాడుతూ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో గత కొన్ని సం.లుగా ఏర్పాటు చేయాలనుకున్న ఐమాక్స్ లైట్‌లను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. గ్రామాభివృద్దేలక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**కోరుట్ల వార్త**

## మంథనిలో అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం

***మంథని - ప్రభాతవార్త***



మంథని పట్టణంలోని శ్రీలక్ష్మి నారాయణస్వామి దేవాలయంలో శనివారం అంగరంగ వైభవంగా శ్రీ గోదాదేవి శ్రీలక్ష్మి నారాయణ స్వామి కళ్యాణం వేద పండితులు నిర్వహించారు. ప్రతి సంవత్సరం భోగి పండుగ రోజున నిర్వహించే గోదాదేవి కళ్యాణం తిలకించటానికి మంథని పట్టణం నుండి అనేక మంది భక్తులు దేవాలయానికి వచ్చి కళ్యాణ వేడుకను తిలకించారు. ఈ సందర్భంగా భక్తులు దేవాలయంలో లలితసహస్ర పారాయణం చేశారు. నెల రోజుల పాటు నిర్వహించిన భజన కార్యక్రమం శనివారంతో ముగియటంతో రాత్రి చక్రిభజన ఏర్పాటు చేశారు. అదేవిధంగా గోదాదేవి కళ్యాణం అనంతరం భక్తులక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అక్షయ పాఠశాలలో అలరించిన రంగవళ్లులు

***చొప్పదండి ప్రభాతవార్త:***



మండల పరిదిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ పాఠశాలలోసంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన రంగవళ్లులు అలరించాయి. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి ఆద్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రులకు రంగవల్లి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి తెలుగుబాషా పండిత సంక్షేమ సంఘంరాష్ట్ర అద్యక్షులు సంబోజి శేఖర్ నగదు, ప్రశాంస పత్రాలను అందజేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో కార్పోరేటుకు దీటుగా పాఠశాలను నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో పండగలకు సంబందించిన ఉత్సవాలను నిర్వహించడం వల్ల విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయని అన్నారు. విద్యార్థులు రంగవళ్లుల పోటీల సందర్భంగా మాట్లాడిన తీరును ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుండేటి పుష్ప, కుక్కల అఖిల, శిరిషా, దూస దీపిక, పిట్టల భవాని, గంగాధర జమున, గొల్ల లావణ్య, ప్రణయ, శిరిషా, మమత, స్వాతి, రవళి, తదితరులు పాల్గోన్నారు.

## కమ్యూనిటీ హాలుకు నిదులు మంజూరు చేయాలని ఎంపికి వినతి

***రామడుగు ప్రభాతవార్త:***

భవన నిర్మాణ కార్మికుల కోసం కమ్యూనీటి హాల్‌కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ శనివారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్‌కు భవన నిర్మాణ కార్మికుల సంఘం సభ్యులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా భవన కార్మికులు సంక్షేమం కోసం త్వరలోనే కమ్యూనిటి హాలుకు నిదులు మంజూరు చేస్తానని బండి సంజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు మేకల ప్రభాకర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పురామ్, కిషన్ సంఘం సభ్యులు దుర్శెట్టి సత్యనారాయణ, తోట శంకర్, మేకల లక్ష్మణ్, పోచయ్య, తదితరులు పాల్గోన్నారు.

# జగిత్యాల వార్త

## అలరించిన ముందస్తు సంక్రాంతి ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు

### ఎస్సై దాస సుధాకర్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు క్రికెట్ మ్యాచ్ పోటీలను ఎస్సై దాస సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం రోజున పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఉన్న మైదానంలో నిర్వహించారు. ఇందులో పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి జట్లుగా ఏర్పడి క్రికెట్ మ్యాచ్‌ను ఆడారు. ఫ్రెండ్లీ జట్లుగా ఏర్పడి స్నేహపూర్వకంగా రోజంతా క్రికెట్ ఆడారు. ఈ క్రికెట్ పోటీలలో మానకొండూర్ ఎస్సై తిరుపతి, తిమ్మాపూర్, చిగురుమామిడి మండలాల పాత్రికేయులు, డిప్యూటీ తహాశీల్దార్ రవికుమార్, సర్పంచ్‌లు సన్నీల్ల వెంకటేష్, బోయిని శ్రీనివాస్, టీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు పెద్దపల్లి అరుణ్ కుమార్, ఒంటెల కిషన్‌రెడ్డి, పెనుకుల తిరుపతి, కల్వల రాజేశ్వర్‌రెడ్డి, బెజ్జంకి రాంబాబు, గునుకుల మధు సూదన్‌రెడ్డి, చెప్యాల శ్రీనివాస్, బొట్ల రవి, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, పాషా, ఒదయ్య, పోషన్‌బాబు, సమ్మయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు రామాలయంలో శ్రీ గోదా



దేవి-రంగనాయకులు స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఎమ్మెల్యే వెంట దావ సురేష్,కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్‌రావు,ఆలయ చైర్మన్ బ్రహ్మండబెరి నరేష్,నాయకులు రాము,బిఆర్ఎస్ నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మండలంలోని సుల్తానాపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ గోదా రంగ నాథ స్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించారు. సుల్తానాపూర్ సర్పంచ్ హర్షణపల్లి వెంకటేశ్వర్ రావు సతీసమేతంగా శ్రీ గోదా రంగ నాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాలక వర్గం అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపిన మల్లికార్జున్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పిపిగా నియామకానికి సహకరించినందుకు గాను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పిపి జంగిలి మల్లికార్జున్.ఈ సందర్భంగా మల్లికార్జున్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్.జగిత్యాల పట్టణ మున్నూరుకాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లాలపల్లెలో శ్రీ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఎలిగేడు, ప్రభాత వార్త:



ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలో శ్రీ మల్లి ఖార్జున స్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా శనివారం ఒగ్గు కళా కారుల మంత్రోచ్ఛరణల మధ్య దిష్టికుంబ కార్యక్రమం నిర్వ హించారు. సోమ వారం లగ్న పట్నం, బుధవారం నాగవెల్లి పట్నం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని దేవస్థానం చైర్మన్ గుర్రం మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, తిరుపతి రెడ్డి, కిషన్ రెడ్డిలతో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు సన్నాహక సమావేశం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 నుంచి మొదటి విడతలో ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు చేయడంలో భాగంగా శనివారం ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు,ఆర్పిలతో సన్నాహక సమావేశాన్ని స్థానిక కౌన్సిలర్ తోట మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారం రోజులపాటు వార్డులో నిర్వహించే ఈ కంటి వెలుగు కార్యక్రమంలో వార్డు ప్రజలందరూ పాల్గొని తమ కంటి సమస్యలకు పరిష్కారం పొందే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు మమత,మేరి,అంగన్వాడీ టీచర్ నీరజ,ఆర్‌పి లావణ్య,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదారంగనాథ స్వామి కళ్యాణం

ఎలిగేడు, ప్రభాత వార్త:



ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో తిలకించారు. సుల్తాన్‌పూర్ సర్పంచ్ హర్షణపల్లి వెంకటేశ్వర రావు సతీసమేతంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా గోదారంగనాధుల కళ్యాణం

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన వేణుగోపాలస్వామి దేవాలయంలో శని వారం గోదా రంగ నాధుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వ హించారు. కన్యాదాతలుగా రామాచారి సంధ్యారాణి దంపతులు వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, సూపరిండెంట్ శ్రీరాములు, గోలి శ్రీనివాస్, నరేందర్, ఆలయ అర్చకులు విజయనరసింహ చారి, హర్షవర్ధన్, ఆలయ ఇంచార్జి, కౌన్సిలర్ జడల లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

## చాంద్‌పాషాను సన్మానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా డా.షేక్ చాంద్ పాషాను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇందిరా భవన్‌లో శనివారం ఘనంగా సన్మానించారు .చైర్మన్ డా.వినోద్ కుమార్ చేత నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి పాషాను అభినందించారు.గల్ఫ్‌లో,విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలను, అక్కడ వాళ్ల పడే బాధలను గమనించి,మెరుగైన సేవలను అందించాలని వారు సూచించారు.ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎన్ఆర్ఐ హెల్ప్ లైన్ సెంటర్ ప్రతి జిల్లాకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓపెన్ చేసి జిల్లా వ్యాప్తంగా,మండల స్థాయిలో కమిటీలు వేసి,ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తామని డా.షేక్ చాంద్‌పాషా సూచించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి,మాజీ చైర్మన్ గిరి నాగభూషణం,మున్సిపల్ కౌన్సిలర్ గంగారాం,బండ శంకర్,డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మధు,టౌన్ ప్రెసిడెంట్



నేహాల్,ఎక్స్ కౌన్సిలర్ మునీర్‌ఉద్దీన్ మన్సూర్,కౌన్సిలర్ అజహార్ ఉద్దీన్,వీరందరు చంద్‌పాషాను శాలువాలు కప్పి అభినందించారు.

మెటుపల్లి వార్త

# బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేయాలి

**- బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని వ్యతిరేకిస్తూ ప్రతులను దహనం చేసిన జడ్పీటిసి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణికి సంబంధించిన బొగ్గు బ్లాక్ వేలాన్ని వెంటనే రద్దు చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, పాలకుర్తి జడ్పీటిసి కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని వ్యతిరేకిస్తూ ప్రతులను వినూత్నంగా దహనం చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం ఏర్పాటు చేసి బోగి మంటల్లో బొగ్గు బ్లాక్‌ల వేలానికి సంబంధించిన ప్రతులను వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ తెలంగాణలో బొగ్గు బ్లాక్ ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికే బొగ్గు బ్లాక్‌లు కేటాయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కల్యాణ్ ఖని, కోయగూడెం, సత్తుపల్లి, శ్రావణపల్లి బ్లాకులను వేలం వేయడాన్ని యావత్తు తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. ఈబొగ్గు బ్లాకులు 100 ఏళ్ల నాటి నుంచి ప్రభుత్వ రంగ బొగ్గు గనుల సంస్థ ఎన్‌సిసిఎల్‌కు చెందిన ప్రస్తుత బొగ్గు గనులతో కలిసి ఉన్నాయని అన్నారు. సింగరేణి రాష్ట్రానికి 51శాతం వాటా ఉన్నప్పటికీ, విధానపరమైన న ఇర్ణయాలను మాత్రం కేంద్రమే తీసుకుంటుందని అన్నారు. కొత్త బ్లాకులను రాష్ట్ర ప్రభుత్వానికే కేటాయించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హర్ష, నరేందర్, నవీన్, నగేష్, వెంకటేష్, అనిల్, శ్రీధర్, భరత్, కార్తీక్, రమేష్, రాహుల్, విజయ, కల్పన, నందిని, సుభద్ర, వెంకట్రావ్, ప్రశాంత్, శ్రీకాంత్, అశోక్, రమేష్ తదితరులున్నారు.

## ధర్మారంలో వాలీబాల్ పోటీలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన అన్నబోయిన సురేష్,అభిషేక్‌ల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 10 జట్లు పాల్గొన, గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో మహిపాల్,అరుణ్,తరుణ్, సన్నీ, రమేష్,ప్రశాంత్, సతీష్, నగేష్‌లు పాల్గొన్నారు.

## కొండగట్టులో వైభవంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం

మల్యాల ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో



శనివారం శ్రీగోదా రంగ నాయకుల వారి కళ్యాణోత్స వాన్ని వైభవంగా నిర్వ హించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈవో వెంకటేష్, ట్రస్ట్ చైర్మన్ మారుతి ల ఆధ్వర్యంలో గోదా రంగ నాయకుల వారి ఉత్స వ మూర్తులను, పట్టు వస్త్రాలు, తలంబ్రాలతో అర్చకులు ఊరేగింపుతో ఆలయంలో కనుల పండుగగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక ప్రతిష్టించిన అనంతరం, వేద పండితులు, ఆలయ ఆర్చకుల మంత్రోచ్చరణల మధ్య గోదా రంగనాయకుల వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు, అనంతరం భక్తులకు గోదా రంగనాథుల వారి దర్శనం కల్పించారు, అంతే కాకుండా ఆలయంలో శ్రీ ఆంజనేయస్వామి వారికి శ్రీవేంకటేశ్వరస్వామి వారికి బ్రతకాలంకరణతో ప్రతేక పూజలు నిర్వహించారు, వారు గ్రామానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్, కొండగట్టు ఆలయ ట్రస్ట్ చైర్మన్ మారుతి, ఆలయ ఇన్‌స్పెక్టర్ జెమిని శ్రీనివాస్, సూపరింటెండెంట్ సునీల్ సంపత్‌లతో పాటు అర్చకులు పాల్గొన్నారు.

## జోడో యాత్రకు సంఘీభావంగా కాంగ్రెస్ నాయకుడి రక్తదానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ఐక్యత , సమైక్యత కోసం మొదలు పెట్టి కాశ్మీర్ వరకు తలపెట్టిన చారిత్రాత్మక పాయాత్ర అయిన భారత్ జోడో యాత్రకు సంఘీ భావంగా మల్లాపూర్ మండలం లోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ నసీర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావుల సమక్షంలో పట్టణంలోని రాధా ్య బ్లడ్ బ్యాంక్‌లో శనివారం రక్తదానం చేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు, డా.రజనీకాంత్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు శాలువతో రక్తదానం చేసిన నసీర్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెరుమండ్ల సత్యనారాయణ, దుర్గం శేఖర్, బెజ్జారపు శ్రీనివాస్, మహేంధర్‌రెడ్డి, ఇల్లెందుల రాజు, నయిం, రాంప్రసాద్, సరికెళ్ళ నరేష్, జెట్టి లక్ష్మన్, పన్నాల అంజిరెడ్డి, పాషా, ఉదయ్, శ్రీనివాస్‌రెడి గంగాధర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని క్రీడాకారుల సూర్తికి దోహదం చేస్తాయి

**ఆధార్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు కంసాని శ్రీనివాస్**

ప్రభాతవార్త,గంగాధర..



క్రీడలు క్రీడాకారుల స్ఫూర్తికి దోహదం చేస్తాయని ఆధార్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు కంసాని శ్రీనివాస్ అన్నారు. గంగాధర మండలం గట్టుభూత్కూర్‌గ్రామంలో ఆధార్ స్వచ్ఛంధ సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా క్రికెట్ ఆట ముగింపు కార్యక్రమంలో శనివారం హాజరై మాట్లాడారు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా తీసుకొని డిశంబర్ 17న ప్రారంభం అయిన ఈ క్రీడలలో అన్ని మండలాలలోని గ్రామాలలో 64 జట్లు గా 25 రోజుల పాటు ఆడారు.చివరగా గంగాదర మండలం బూర్గుపల్లి గ్రామానికి చెందిన క్రికెట్ జట్టు క్రీడాకారులు విన్నర్ స్థానంలో నిలిచి షీల్డు మొమెంటోలతో పాటు 40వేల నగదు గెలుపొందగా,రన్నర్ స్థానంలో చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన క్రికెట్ జట్టు నిలిచి షీల్డుతో పాటు 20వేల నగదు గెలుపొందింది. ఈకార్యక్రమంలో మండలపరిషత్ ఉపాధ్యాక్షులు కంకణాల రాజగోపాల్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి,టిడిపి మండలాధ్యక్షులు మర్కాపురం రాజేశం,క్రీడాకారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మకర సంక్రాంతి పండుగను పురష్కరించుకుని మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో లోకల్ రైడర్ ్స యూత్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు శనివారం జరిగాయి. కాగా ఈ పోటీల్లో 14టీంలు వాలీబాల్ క్రీడల్లో పాల్గొనగా విజేతకు నిలిచిన టీంకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ క్రీడలు మానసకి ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి ఉపకరిస్తాయని తద్వారా ఆరోగ్యంగా ఉంటారాన్నారు. క్రీడల ద్వారా స్నేహపూర్వక సంబంధాలు పెంపొందుతాయని నేటి యువత ఫోన్‌లో కాలక్షేపం చేయకుండా క్రీడా ప్రాంగణాల వైపు మనసు మళ్ళించి వివిధ రకాల ఆటలు ఆడుతూ శారీరక సౌష్టవాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దికొండ శ్రీధర్ గౌడ్ వాలీబాల్ నెట్‌ను క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్; ఉపసర్పంచ్ నవీన్, ఎంపిటిసి మైసలక్ష్మి, ఫ్యాక్స్ చైర్మెన్ మోహన్‌రెడ్డి, రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి యాజమాన్యం ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం షిఫ్ట్‌లో ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్ కార్మికులను ఆయన కలిసి వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మ్యాన్ పవర్ కొరత ఉందని, ఇపిజిహెచ్ ప్రమోషన్స్ కల్పించాలని, కార్మికులకు ఇచ్చే ప్లేడేలను పెంపు చేయాలని ఈ సందర్భంగా వర్క్‌షాప్ హెచ్ఓడిని కలిసి ఆయన చర్చించారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను కార్మికులకు పంపిణీ చేశారు. ఫిట్ కార్యదర్శి ఆవునూరి రాజేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కర్క శ్రీనివాస్, జగన్ బాబు, బర్ల రవీందర్, కుర్ర వెంకటేశ్వర్, ఎస్.నాగేశ్వర్ తదితరులున్నారు.

## ఎస్టి యూనియన్ నియోజకవర్గ ఇంచార్జిగా రమేష్ నాయక్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గ ఎస్టి యూనియన్ ఇంచార్జిగా మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన జరుపుల రమేష్ నాయక్‌ను నియమించినట్లు ఎస్టి యూనియన్ రా ష్ట్ర అధ్యక్షుడు సునావత్ దేవదాస్ నాయక్ శనివారం నియమక పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన రమేష్ నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యం పని చేస్తానని, తెలంగాణ గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడం కొరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఊరేగింపుగా అయ్యప్ప ఆలయానికి స్వామి వారి అభరణాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగను పురష్కరించుకుని పట్టణంలోని అయ్యప్ప దేవాలయానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురు స్వామి గృహం నుండి అయ్యప్ప స్వామి అభర ణాలతో శనివారం ఊరేగింపుగా బయల్దేరి వెళ్ళారు. కాగా ప్రతి సంవత్సరం ఎమ్మెల్యే తన స్వగృహం నుంచి అయ్యప్పకు అభరణాలను తీసుకెళ్ళడం అనవాయితీగా వస్తుందని అదే విధంగా ఈ సంవత్సరం కూడా స్వామి వారి ఆలయానికి ఎమ్మెల్యే స్వగృహం నుంచి అభరణాలను తీసుకెళ్ళారు.ఈ కార ్యక్రమంలో అయ్యప్ప దీక్ష పరులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం

## -- భక్తులతో కిటకిటలాడిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డింగరి హరికృష్ణమాచార్యులు, వేణు గోపాలా చార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోత్స వాల మధ్య సన్నాయి మేళ తాళాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో కళ్యాణం జరిపించారు. శ్రీగోదా రంగనాథ స్వామి కళ్యాణ వేడుకలను తిలకించడానికి పట్టణానికి చెందిన వేలాది మంది భక్తులు పాల్గొని కళ్యాణాన్ని నయనానందంగా తిలకించారు. పట్టణానికి చెందిన పలు జంటలు, స్వామివారి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సన్మానించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటి సభ్యులు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ముక్క జితేందర్ గుప్తా, రావికంటి నరసింహమూర్తి, పుల్లూరి శ్రీనివాస్, శివనాతుని కిషన్, రావికంటి రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయంలో టెక్‌టైల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడురి ప్రవిణ్ శనివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పేదింటి అడబిడ్డల వివాహానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలోని 126 మంది లబ్ధి దారులకు 1కోటి 27లక్షల 40వేల6వందల పదహారు రుపాయల చెక్కులను మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు చెక్కుతో పాటు చీర, స్వీటు, పసుపు కుంకుమ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా, గంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల తహశీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దిడ్డి రమాదేవి, మ్యాన రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో రహదారి పనులను పూర్తి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట కోనరావుపేట ప్రధాన రహదారి పునర్ నిర్మాణ పనులకు శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కోనరావుపేట మండలంకు వెళ్లే ప్రధాన రహదారి దెబ్బతీనడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 70లక్షల రుపాయలతో పనర్‌నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. నాణ్యతతో రహదారి పనులను పూర్తి చేయాలని కాంట్రక్టలుకు అదేశాంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ రాజిరెడ్డి, వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## టిఎస్ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ మండల కమిటి ఎన్నిక

పెగడపల్లి - ప్రభాతవార్త :



టిఎస్ గ్రామ పంచాయతీ ఎంప్లా యిస్ వర్కర్ యూనియన్ మండల నూతన కమిటిని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్ష లుగా బొమ్మెన చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా అనంతుల రవి, గౌరవ అధ్యక్షులుగా సుంకె జోగవ్వ, కోశాధికారిగా తూల్ల ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా పంజాల పర్షరాం, సహాయ కార్యదర్శులుగా ఆత్మకూరి రాజేశం, గర్షకుర్తి రాజు, కార్యవర్గ సభ్యులుగా కొత్తపెల్లి సత్తయ్య, శ్రీకాంత్, మాచర్ల స్వామిని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులి మల్లేశం, నాయకులు జంగిలి ఎల్లయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.

## మహిళల్లో సృజనాత్మకతను పెంపొందించటానికి ముగ్గుల పోటీలు

### - బిట్టుపల్లి సర్పంచ్ పోగుల సదానందం

మంథని రూరల్- ప్రభాతవార్త



మహిళల్లో ఉన్న సృజనాత్మకతను పెంపొందించటానికి ముగ్గుల పోటీలు ఎంతగానో వారికి ఉపయోగ పడుతాయని బిట్టుపల్లి సర్పంచ్ పోగుల సదానందం అన్నారు. భోగి పండుగను పురస్కరించుకుని శనివారం మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో ఆయన ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామంలోని మహిళలు, యువతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని వారి ప్రతిభను చూపాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, కాసుల ధర్మరాజు, వేల్పుల శ్రీనివాస్, చిలువేరి మల్లయ్య, పోగుల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుటుంబానికి ఆర్థిక చేయూత

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు సీపెల్లి ప్రవీణ్ అనారోగ్యంతో మరణించగా, తెలంగాణ రాష్ట్ర ఫొటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం సహకారంతో పెద్దపల్లి జిల్లా, మండల అసోసియేషన్ల ఆధ్వర్యంలో ప్రవీణ్ కుటుంబానికి ఆర్థిక చేయూత అందించారు. స్థానిక సిరి ఫంక్షన్ హాల్‌లో అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా కోశాధికారి వనపర్తి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రవీణ్ కుటుంబానికి 1.68లక్షల రూపాయలను అందించారు. అసోసియేషన్‌లో సభ్యత్వం ఉన్న ప్రతి ఫొటో గ్రాఫర్‌ను ఆదుకోవడానికి రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో కుటుంబ భరోసా పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ న ఆయకులు తూర్పాటి జగన్, శనిగరపు మల్లేష్, తూర్పాటి శ్రీనివాస్, పుట్ట సతీష్, తోగటి శ్రీధర్, మహేందర్, లక్ష్మణ్, గంధం శ్రీనివాస్, కొమురయ్య, సిద్ధు, శ్రీనివాస్, దిలీప్, రవి, భాస్కర్, సాయి, పవన్, సదయ్య, మోహన్, వెంకన్న, తదితరులున్నారు.

తదితరులున్నారు.

## యుటిఎఫ్ మహాసభకు తరలిన జిల్లా నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఐదో మహాసభలు 13, 14 తేదీలలో బిఎంఆర్ కన్వెన్షన్ మన్నెగూడ, రంగా రెడ్డి జిల్లాలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ మహాసభల్లో తెలంగాణ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ఉపాధ్యాయులకు త్వరలో బదిలీలు, పదోన్నతులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. కేరళ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేకే శైలజ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, సిఐటియు ఉపాధ్యక్షులు వీరయ్య పాల్గొని రాష్ట్రంలో విద్యా రంగం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి మార్గ నిర్దేశం చేశారు. ఈ మహాసభలకు జిల్లా కేంద్రం నుంచి టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు కాంపల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గద్దె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కాటా నర్సయ్య గౌడ్ తరలివెళ్లి పాల్గొన్నట్లు తెలిపారు.

## ఘనంగా గోదా రంగనాథుల కల్యాణోత్సవం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో కన్నుల పండుగగా గోదా దేవి రంగ నాథుల స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో ఆలయ అర్చకులు కలకుంట్ల వరప్రసాదచా ర్యులు ఈ కల్యాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం మల్యాల రాజేష్ తన మిత్రుని స్మారకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతులుగా నిలిచిన సజ్జనపు సుమ, కొత్తపల్లి ప్రియాంక, మల్లారపు మానస, బండి స్రవంతిలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, అలుగువెల్లి క్రిష్ణవేణి, గాండ్ల మోహన్, మల్యాల తిరుపతి, జంగపల్లి అజయ్, నల్లవెల్లి శంకర్, రానవేణి లక్ష్మినారాయణ, సాగి అజిల్ రావు, మల్లారపు అరుణ్ కుమార్



# క్రమబద్ధీకరణకు నోచుకోని జాతీయ ఆరోగ్య మిషన్ ల్యాబ్ టెక్నిషియన్లు

### -- తెలంగాణ ఎన్‌హెచ్‌ఎం టెక్నిషియన్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యుడు బొద్దిరెడ్డి రాజు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ల్యాబ్ టెక్నిషియన్లు జీవిత కాలం పనిచేసిన క్రమబద్ధీకరణకు నోచుకోలేదని జాతీయ ఆరోగ్య మిషన్ ల్యాబ్ టెక్నిషియన్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొద్దిరెడ్డి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మికుంటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో దాదాపు 600 మంది రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ హస్పటల్‌లో ల్యాబ్ టెక్నిషియన్లు బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అయినప్పటికి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని వారు వాపోయారు. దశాబ్దాలు గడిచినా దశమారని జీవితాలు మావి అని, సుమారు 20 ఏళ్ళ పైబడి ఉద్యోగం చేసినా వెనకేసున్నది చిల్లిగవ్వ కూడా లేదన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో వారు మట్టుకోనిది లేదు, పట్టుకోనేది లేదు. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న కరోనా క్షయ లాంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులతో పాటు వివిధ అంటువ్యాధుల నివారణలో కీలకంగా మారి నిత్యం రోగుల ఆరోగ్యం కోసం పని చేస్తున్నప్పటికి చాలి చాలని అత్తెసరు వేతనాలతో కుటుంబాన్ని నెట్టుకు రావాల్సిన పరిస్థితి అని తమకు, తమ కుటుంబ సభ్యులకు రోగం వస్తే వారి ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ముకుని పస్తులుండాల్సిన పరిస్థితుల్లో ఎన్‌హెచ్‌ఎం ల్యాబ్ టెన్నిషియన్లు పనిచేస్తున్నారన్నారు. ఇంత చేసినా నెల తిరిగే సరికి మళ్ళీ అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని వారు ఈ సందర్భంగా విలేఖరులతో పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో పనిచేస్తున్నప్పటికి ఇంత వరకు వీరికి వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ కార్డులు కూడా ఇవ్వలేదు, వైద్య ఆరోగ్య శాఖ కు ఎంతో సేవ చేసినప్పటికి వీరి ప్రాణాలకు, వీరి బతుకులకు భరోసా లేదని అన్నారు. నిన్న, మొన్నటి వరకు ప్రతి ఒక్కరిని వణికించిన కరోనా వలస ఓ దశలో కుటుంబ సభ్యులు కూడా దూరం పెట్టినప్పటికి వాళ్ళకు అక్కున చేర్చుకుని మేము ఉన్నాం అని తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి కోట్ల మందికి కరోనా ఆంటిజెన్, ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు చేసి వ్యాధీ నిర్ధారణ లో కీలక పాత్ర పోషించిన ఎన్‌హెచ్‌ఎం ల్యాబ్ టెక్నిషియన్లు ప్రభుత్వం దృష్టిలోకి తీసుకోకపోవడం అత్యంత విషాదకరం అన్నారు. వయసు 40కి పైబడడం వలన, ఉద్యోగంలో చేరి 20 ఏండ్లు కావస్తుందున చాలా మంది ఎన్‌హెచ్‌ఎం ల్యాబ్ టెక్నిషియన్లు ప్రభుత్వం నియమించిన మెడికల్ బోర్డు పరీక్షకు అర్హతను కోల్పోయారు. అప్పుడెప్పుడో 2017 డిసెంబర్‌లో టిఎస్‌పిఎస్‌సి ద్వారా వచ్చిన నోటిఫికేషన్ (67/2017) లో ప్రకటించిన ల్యాబ్ టెక్నిషియన్లు ఉద్యోగాల పరీక్ష రానప్పటికి ఇంత వరకు దాని ఊసులేదు. కోర్టు తీర్పు కోసం వేచిచూసే వరకు జీవితాలు తెల్లారుతున్నాయి. అవి ఇస్తారని కూడా ఏమిటి గ్యారంటీ లేదన్నారు. రోజు రోజుకు మీద పడుతున్న వయసు, అందరి లాగే వేదిస్తున్న అనారోగ్యం కుటుంబ సభ్యుల యోగక్షేమాలు చూడవలసిన బాధ్య తలు దృష్ట్యా ప్రభుత్వం మొన్న కాంట్రాక్టు వైద్యులను క్రమబ ద్ధీకరించిన విధంగానే తమను కూడా క్రమబద్ధి కరించాలని ఎన్‌హెచ్‌ఎం ల్యాబ్ టెక్నిషియన్లు ప్రభుత్వాన్ని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుని కోరారు. గతంలో మాకు 40 మార్కులు వెయిటేజ్ ఉండగా దాన్ని 20 మార్కులకు మార్చడం చాలా బాధకరమైన విషయం అని తెలిపారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన నోటిఫికేషన్లు డాక్టర్స్, స్టాఫ్ నర్స్ మాదిరిగా ల్యాబ్ టెక్నిషియన్లు కూడా మెడికల్ బోర్డుకిచ్చి మా ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నిషియన్లను రెగ్యులరైజ్ చేయగలరని కోరుకుంటున్నామని ఉన్నారు. తమ సమస్యను మానవీయ కోణంలో చూడాలని సిఎం కేసీఆర్ తమ ప్రభుత్వం వస్తే ఈ కాంట్రాక్ట్ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేస్తామనే హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సమావేశంలో ఎన్‌హెచ్‌ఎం ఎల్‌టిఎస్ స్టేట్ అసోసియేషన్ మెంబర్ బొద్దిరెడ్డి రాజు, వంగల రాజేంద్రప్రసాద్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో శనివారం పెద్దమ్మతల్లి బోనాలు యాదవకులస్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒగ్గు డప్పు చప్పుళ్లలో మహిళలు ఇంటింటికి బోనం ఎత్తుకుని గ్రామంలో ఊరేగింపులతో శివసత్తులతో పెద్దమ్మగుడికి చేరుకున్నారు. అనంతరం పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించి కొబ్బరికాయ కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నెబోయిన పద్మ కొమురయ్య, యాదవ సంఘం నాయకులు కన్నెబోయిన కుమారస్వామి, ఎలకుర్తి కత్తయ్య, తాత రాజయ్య, పర్శవేనా సమ్మయ్య, మాదరబోయిన కిషన్,ఎలకుర్తి మహేశ్‌యాదవ్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి పర్వదిన సంబురాలు

### - పాల్గొన్న ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భోగి సంబురాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని జెండా చౌరస్తాలో భోగి మంటలను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వెలిగించారు. అనంతరం గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు నిర్వహించారు. పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భోగి సంబురాల్లో పాల్గొన్నారు. సంబురాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, కౌన్సెలర్‌లు, కో ఆప్షన్‌లు, మున్సిపల్ అధికారులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతోపాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### గుండారం రిజర్వాయర్ నుంచి

# సాగునీరు విడుదల

### - జడ్పీ చైర్మన్‌కు కృతజ్ఞతలు - హర్షం వ్యక్తం చేసిన రైతులు

ముత్తారం, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్ నుంచి ముత్తారం మండలంలోని చింతల చెరువుకు సాగునీటిని శనివారం విడుదల చేశారు. చింతల చెరువులో నీటి సామర్థ్యం తక్కువగా ఉండటంతో యాసంగి పంట పొలాల సాగుకు ఇబ్బంది ఉందని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి తెలియజేయగా, ఆయన స్పందించారు. చింతల చెరువుకు సాగునీటిని విడుదల చేయాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో గుండారం రిజర్వాయర్ నుంచి ముత్తారం మండలంలోని చింతల చెరువుకు అధికారులు నీటిని వదిలారు. చింతల చెరువు నుంచి లక్కారం పెద్ద చెరువు, ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ చెరువులను నింపుతున్నారు. ఈ సందర్భంగా రైతులు జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాదాసి రమేష్,రైతు బంధు గ్రామ కన్వీనర్ బర్ల కొమురయ్య, వార్డు సభ్యులు గుర్రాల నాగరాజు, అనవేన పోచాలు, రైతులు దొంతరవేన రాజయ్య, శ్రీనివాస్, రషీద్, గుర్రాల రవి, కాసు సదన్, యూత్ అధ్యక్షుడు ప్రసాద్ తదితరులున్నారు.

### సంక్రాంతి పండుగకై పాడి రైతులకు బోనస్

# అందజేసిన కరీంనగర్ పాల డైయిరీ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా కరీంనగర్ పాల డైయిరీ కేంద్రానికి పాలు పోసిన పాడి రైతులకు సంక్రాంతి సందర్భంగా 1,30,000 రూపాయల బోనస్ పాడి రైతులకు జిల్లా కరీంనగర్ డైయిరీ డైరెక్టర్ మినుపాల సుధాకర్ రావు, జిల్లా రైతుబంధు డైరెక్టర్ పిట్టల రవి కుమార్, పిట్టల ఎల్లయ్యపల్లి పాడి రైతులకు సహకార సంఘం అధ్యక్షులు యాదగిరి స్వామివారి ఆధ్వర్యంలో బోనస్ డబ్బులు 83 మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు సూపర్‌వైజర్ రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

### తల్వార్‌తో కేక్ కట్ చేసిన

# ఐదుగురు వ్యక్తుల అరెస్ట్

వేములవాడ, ప్రభాతవార్త :



నడిరోడ్డుపై తల్వార్‌తో కేక్ కట్‌చేసిన ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ వెంకటేష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని మహంకాళి టెంపుల్ వద్ద ఈ నెల 13వ తేదీ రాత్రి 2 గంటల సమయంలో వస్తాద్ అఖిల్ మరికొందరితో కలిసి పుట్టిన రోజు వేడుకలు చేసుకొనుటకు పదునైన తల్వార్ మారణాయుధంతో కేక్ కట్ చేస్తూ, గంజాయి తాగుతూ రోడ్డుపై వెళ్లే వాహనదారులను అడ్డుకొని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని సమాచారం మేరకు కేసు నమోదు చేసుకొని శనివారం నాడు వస్తాద్ అఖిల్, మైలారం రామకృష్ణ, చింతలకొటి అనిల్, ఆకుల గణేష్, రేపాక శివలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# అక్కినపల్లికి అవార్డు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి నాగ రాజు 2022 యువసేవ పుర స్కార్ అవార్డు అందుకున్నారు. ఈయన భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి ఎందరికో ఆర్థిక సహాయం వేలాది మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, అనాథలను ఆదుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా 2022 యువసేవ పురస్కార సేవా అవార్డును కరీంనగర్ మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణ రావు, జిల్లా అధ్యక్షుడు చెల్ల హరి శంకర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు నాగరాజును అభినందించారు. సుల్తానాపూర్ సర్పంచ్ హర్సనపల్లి వెంకటేశ్వర్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఘనంగా శ్రీగోదాదేవి స్వామి కళ్యాణం

**రామగిరి, జనవరి14, ప్రభాతవార్త:** మండలంలోని కల్వచర్ల గ్రామంలోని శ్రీసంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో అర్చకులు కంజర్ల వేణు, రత్నాపూర్ గ్రామంలో శ్రీకోదండ రామాలయంలో అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యులు, ధనుర్మాస ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా శ్రీగోదాదేవి స్వామి కళ్యాణ మహోత్సవంను కమనీయ రమణీయంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తితే శనివారం ధనుర్మాస ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా కల్వచర్ల గ్రామంలోని పురాతన ఆలయం, శ్రీసంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో, అలాగే రత్నాపూర్ గ్రామంలో శ్రీకోదండ రామాలయంలో ఆయా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య సన్నాయి మేళతాళాల నడుమ వేర్వురుగా నిర్వహించారు. కాగా వేర్వురుగా జరిగిన ఈకళ్యాణ వేడుకల్లో పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు భక్తిశ్రద్దలతో కళ్యాణంను తిలకించారు. అదే విధంగా కళ్యాణంలో పాల్గొన్న కల్వచర్ల గ్రామంలో సర్పంచ్ గంట పద్మ, మాజీ ఎంపిటీసీ కొలిపాక లక్ష్మి, మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్‌లు పాల్గొన్ని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే రత్నాపూర్ గ్రామంలోని కళ్యాణంలో పాల్గొన్న సర్పంచ్ పల్లె ప్రతిమ భక్తులు పూజలను నిర్వహించారు. అదే విధంగా నూతన దంపతులతో పాటు



పలువురు ప్రత్యేక పూలను నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. అదే విధంగా కళ్యాణ వేడుకల్ని తిలకించడంకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు.

# ముగ్గుల పోటి విజేతలకు బహుమతులు పంపిణీ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** పట్టణంలోని 30వార్డులో శివ గణేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు.ముఖ్య అతిథిలు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ హాజరయ్యారు. అనంతరం ముగ్గుల పోటీలలోని ముగ్గులను పరిశీలించి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిలలకు ముగ్గులతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని అన్నారు.మన సంస్కృతి సంప్రదాయలను ప్రతిబింబించేలా విద్యార్థులు ముగ్గులు వేశారని అభినందించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ బాబు,స్నేహ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,సెస్ డైరెక్టర్ రమాదేవి,1వార్డు కౌన్సిలర్ సత్య,గెంట్యాల శ్రీనివాస్,దిడ్డి మాదవి,అడెపు సౌజన్య,గడ్డం లత, బుర్ర లక్ష్మి, సుంకపాక మనోజ్, మునీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# వైద్యంలో నిర్లక్ష్యం వహించవద్దు

- మాతా శిశు ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలి
- వెంటిలేటర్,ఎక్స్-రే సేవలు అందుబాటులో లేకపోవడంపై ఎమ్మెల్సీ విస్మయం
- స్థానికంగా సూపరింటెండెంట్,ఆర్ఎంవో ఉండేలా చర్యలు చేపట్టాలి
- గర్భిణులు ప్రోత్సాహక బకాయిలు రూ.20 కోట్లు
- మాతా శిశు ఆసుపత్రిని సందర్శించిన కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రసవాలు చేసేటప్పుడు వైద్యులు చికిత్స లలో నిర్లక్ష్యం వహించవద్దని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతాశిశు ఆసుపత్రిని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో వసతులపై ఆరా తీశారు.ఆసుపత్రిలోని వార్డులు తిరిగి పరిశీలించారు.రోగులు,బాలింతలతో మాట్లాడారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో యూపిఏ పాలనలో జగిత్యాల జిల్లాగా ఏర్పాటు కాకముందు మాతా శిశు ఆసుపత్రికి శంకుస్థాపన చేశారన్నారు.మాతాశిశు ఆసుపత్రిలోఇన్ఫెక్షన్ బాలింతలు మృతిచెందినా ఆసుపత్రిపై రోగులకు విశ్వాసం తగ్గొదని సమస్య పరిష్కారం కోసం కేవలం వైద్య కమిషనర్,కలెక్టర్,సూపరిండెంట్‌కు లేఖలు రాశామని జీవన్‌రెడ్డి అన్నారు.ఆసుపత్రిలో అత్యవసరమైన వెంటిలేటర్ లేకపోవడంతో రోగులను కరీంనగర్‌కు రిఫర్ చేయడం ఏమిటని ప్రశ్నించారు.వెంటిలేటర్ లేకపోయినా సూపరిండెంట్ ఉన్నదంటూ తప్పుడు సమాచారం ఇవ్వడంపై ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆసుపత్రిలోని లోపాలు సరిదిద్దుకోవాలిని సూచించారు.గతంలో సర్జరీ కిట్ల కొరత ఉంటే కలెక్టర్ చొరవ తీసుకొని కిట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు.

**జాతీయ ఆరోగ్య మిషన్ పథకం కనుమరుగు....:** జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్ర సమన్వయంతో గతంలో దశల వారిగా అబ్బాయి పుడితే రూ.9



వేలు,అమ్మాయి పుడితే రూ.10 వేలు ఇచ్చేవారని గుర్తు చేశారు.ఈ పథకానికి సిఎం కెసిఆర్ కిట్ పేరిట మరో మూడు వేలు అదనంగా ఇవ్వడంపై అందరూ సంతోషించారని అన్నారు.కానీ రెండేళ్లుగా కేవలం మూడు వేల రూపాయలు మాత్రమే ఇస్తూ అసలు పథకం కనుమరుగు చేశారని విమర్శించారు.జగిత్యాల జిల్లాలోనే గర్భిణులకు ప్రోత్సాహకం కింద ఇచ్చే రూ.20 కోట్లు బకాయిలు చెల్లించడం లేదని అన్నారు.జగిత్యాల జిల్లాలో మాతాశిశు ఆసుపత్రి ఏర్పాటుతో జగిత్యాల జిల్లాతో పాటు,ఆదిలాబాద్‌కు వైద్య సేవలు విస్తరించినా ఆ మేరకు సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.ప్రభుత్వం వైద్య సేవల విస్తరణపై దృష్టి సారించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హితవు పలికారు.మాతాశిశు ఆసుపత్రిలో వెంటిలేటర్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని,ఎక్స్ రే మరమ్మత్తు చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,బండ శంకర్,గాజుల రాజేందర్,రమేష్‌రావు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్కాలర్షిప్లు వెంటనే చెల్లించాలి

**జగిత్యాల,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి బీసిలను అణచివేస్తుందని,బిసి విద్యార్థుల యొక్క కాలేజి ఫీజులు చెల్లించకుండా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ జాప్యం చేస్తున్నారని,వెంటనే విద్యార్థుల స్కాలర్షిపులను విడుదల చేయాలని బిసి సంఘ నాయకులు డిమాండ్ చేశారు.బిసి విద్యార్థుల ఆర్టీఎఫ్,ఎంటిఎఫ్,ఈబిసి నిధులు అన్ని కళాశాలలకు సమానంగా కేటాయించకుండా తమ ఇష్టానుసారంగా బిసి సంక్షేమ శాఖ కేటాయించడంలో ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని,60 శాతం జనాభా ఉన్న బిసిల పిల్లలను చదివించడంలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గాజుల నాగరాజు,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఒరుగంటి భార్గవ్‌రామ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి జనగాం రాజిరెడ్డి,ముదిరాజ్,కందుకూరి



తిరుపతి,బాలె వరుణ్,గుగ్గిళ్ల సత్యనారాయణ,ఎమ్మార్పిఎస్ ప్రెసిడెంట్ గంగాధర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం


**- ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**



**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు చొప్పదండి జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాదూరి శ్రీనివాస్, గాండ్ల లక్ష్మణ్, మావురం యువరాజ్, దండెక్రిష్ణ, బందారపు అజయ్‌కుమార్, పిట్టల వెంకటేష్, మంద అంజయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సదాశివరెడ్డి, పెద్ది శంకర్, స్వామిరెడ్డి, మార్కెట్ పాలక వర్గం పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల పాట్లు

**- కొనరావుపేటలో సింగిల్ విండో ముందు రైతుల పడిగాపులు**
**- యూరియా లేక వెనుదిరిగిన రైతులు**



**కొనరావుపేట,ప్రభాతవార్త:** ఈ సీజన్‌లో కావాల్సిన యూరియా లేక రైతులు అవస్థలు పడుతున్నారు.శనివారం కోనరావుపేట మండలంలోని సింగిల్ విండో కార్యాలయం ఎదుట యూరియా కోసం రైతులు పాడిగాపులు పడ్డారు. గోదాంలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడ్డారు. వరి నాట్లు పూర్తికావడంతో యూరియా అందుబాటులో ఉంచాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయాన్నే కార్యాలయం వద్దకు శివంగాళపల్లి,ఎగ్లాస్‌పూర్, కోనరావుపేట, ఆజ్మీరా తండా,నిమ్మపల్లి, దేవుని తండా రైతులు యూరియా కోసం చేరుకున్నారు. గోదాంకు ఒక లారీ యూరియా రావడంతో సమాచారం తెలుసుకున్న రైతులు యూరియా బస్తాల కోసం బారులు తీరారు. కాగా వచ్చిన రైతులకు యూరియా సరిపడకపోవడంతో రైతులు వెనుదిరిగారు. యూరియా కోసం ఫర్టిలైజర్ వద్దకు వెళ్లిన రైతులకు నిరాశే మిగిలింది. యూరియాతో మిగితా ఎరువుల మందులు తీసుకుంటేనే యూరియా ఇస్తామని కొర్రీలు పెడుతున్నారు. ఇప్పటికైనా రైతులు అవస్థలు పడకుండా సరిపడా యూరియాను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**- విజేతలకు బహుమతులు అందజేత**

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త:** తంగళ్లపల్లి మండలంలోని మండేపల్లి కేసిఆర్ నగర్ డబుల్ బెడ్‌రూంలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో 50 మంది మహిళలు పాల్గొని పలు రకాల అందమైన ముగ్గులను వేశారు. ఈ ముగ్గుల పోటీల్లో మొదటగా విజేతగా రెడ్డి అఖిల, రెండో విజేతగా కొండ సాహిత్యలు నిలువగా వారికి ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణప శివజ్యోతి, జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి, ఎంపిటిసి బుస్స స్వప్న, ప్యాక్స్ చైర్మెన్ బండి దేవదాస్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి, బిఆర్ఎస్ నాయకులు బుస్స లింగం, రాగిపెల్లి జీవన్‌రెడ్డి, నక్క కుమార్, ఎండ్ర విజయ్, తదితరులు పాల్గొన్నారు.






# గిరిజన రైతు అనుమానాస్పద మృతి



### వ్యవసాయబావిలో బయట పడిన మృతదేహం

గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త

మండలంలోని చిర్రకుంటతండా గ్రామానికి చెందిన లావుడ్యా బాలు (36) అనే గిరిజన రైతు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. చిర్రకుంటతండాకు చెందిన బాలు గూడూరుకు సమీపంలోని మర్రిమిట్ట శివారు తోటదస్రుతండ ాలో ఇద్దరు రైతులకు చెందిన వ్యవ సాయభూమిని కౌలుకు తీసుకొని మిర్చి, మక ్కజొన్న పంట సాగు చేస్తున్నాడు. కాగా ఈనెల 13న ఉదయం బా ్యంకుకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి బయటకు వచ్చిన బాలు రాత్రి 9 గంటల వరకు కూడా ఇంటికి రాకపోవడంతో అతని భార్య జ్యోతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు తొటదస్రుతండా ప్రాంతంలో గాలించగా అతను సాగు చేస్తున్న చేను వద్ద అతని ప్యాంటు, మొబైల్, చెప్పులు అనుమానాస్పదంగా కనిపించాయని, పక ్కనే ఉన్న వ్యవసాయబావిలో చూడగా బాలు మృతదేహం కనిపించిందని ఎస్ఐ దిలీప్ తెలిపారు. తన భర్త మృతిపై తమకు పలు అనుమానాలున్నాయని మృతుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. మృతదేహాన్ని బావిలో నుండి తీయించి శనివారం పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ

పోటెత్తిన భక్తజనం...

# జోరందుకున్న ఐలోని జాతర

**•శివసత్తుల పూనకాలు •డమరుక నాదాలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**
**•ఘనంగా భోగి ఉత్సవాలు •మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు**
**•నేడు మకర సంక్రాంతితో వేలాదిగా తరలిరానున్న భక్తులు**

ఐనవోలు, జనవరి14, ప్రభాతవార్త

తెలంగాణలో జానపదుల జాతరగా పేరుగాంచిన ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర జోరందుకుంది. భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలుజరగగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయం ప్రాంగణమంతా భక్తజనంతో కిక్కిరిసింది. ఐలోని మల్లన్న దండాలో...మమ్మేలు మాస్వామి...సల్లంగా సూడు...కోరిన కోర్కెలు తీరితే కోడెను కడుతా ం..గండాలు తీరితే గండా దీవం పెడుతాం..పంటలు పండితే పట్నాలు వేస్తాం...పిల్ల జెల్లా సల్లంగుంటే శేవలు తీస్తాం..అంటు భక్తకోటి ప్రణమిల్లుతున్నది. ఆలయ పరిసరాలలో శివనామస్మరణతో శివసత్తుల పూనకాలు...డప్పుచప్పుళ్లు..డమరుక నాదాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. శివసత్తుల విన్యాసాలు, నృత్యాలు అలరించాయి. భక్తులు బోనాలు చేసి ఎల్లమ్మ తల్లికి, మల్లికార్జునస్వామికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి మల్లన్నను స్తుతించారు. బోనాలపై దీపాలు వెలుగించి భక్తిపార్వశంతో శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది. ఆలయ ఆవరణంలో గుర్రపుబండి ఆందరినీ ఆకుట్టుకుంది.

మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు...

మల్లికార్జునస్వామి ఆలయంలో భోగి ఉత్సవ పూజలను అర ్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అర్చకులు పాతర్లపాటి రవీందర్, శ్రీనివాస్, మధుకర్శర్మ, నరేష్శర్మఆధ్వర్య ం ల ్లో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, మహాన్యాప ార్వక, ఏకాదశ రుద్రాభిషేకము, మహానివేదన నీరాజన మంత్రపుష్పము జరగగా స్వామివారికి, దేవేరులకు పట్టు వస్త్రాలు ధరింపజేసి ఆభరణాలతో అలంకరించారు. స్వామివారి రథంలో ఉత్సవ మూర్తులను ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తుండగా భక్తులు పోటీ పడి లాగారు. కాగాస్వామివారిని పంచాయితీరాజ్శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, నన్నపునేని నరేందర్, అరూరి రమేష్, మేయర్ గుండు సుధారాణి రాజశేఖర్, జడ్పీ చైర్మన్ సుధీర్బాబు, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్రావు, రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్రావులు దర్శించుకోగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్రావు, అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి పూజలు చేయించారు. స్వామివారిని దర్శించుకున్నాక తీర్దప్రసాదాలు అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. కాగా నేడు మ కర సంక్రాంతి పర్వదినం సందర్బంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రాత్రి స్వామివారి రథోత్సవం జరుగుతుందని ఆలయ ఈవో తెలిపారు. ప్రభబండ్ల ప్రదక్షిణ ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పర్వదినంతో వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. గత పాలకులు ఆలయాన్ని పట్టించుకోలేదు....మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావుస్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న అప్పటి సీఎంలు ఎవ్వరూ కూడా ఐలోని ఆలయ అభివృద్ధి పట్ల దృష్టి పెట్టాలేదన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొంతసీడీఎఫ్ నిధులతో రోడ్లు పూర్తి చేశానన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆలయానికి ఎక్కువ నిధులు వెచ్చించి అభివృద్ది పర్చడం జరిగిందన్నారు. మల్లన్న దర్శనానికి వస్తున్న భక్తులను ఆశీర్వదించామని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ ఫలాలు మరింత సమర్దవంతంగా అమలు కావాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. పురాతన ఆలయాలకు పెద్దపీట....ఎమ్మెల్యే అరూరి రమేష్రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పురాతనమైన ఆలయాలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సమైక్య పాలనలో ఆలయాలు అభివృద్దికినోచుకోలేదని విమర్శించారు. సీఎం నేతృత్వంలో మల్లన్న ఆలయాన్ని అభివృద్ది పర్చడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకల సౌకర్యాలుకల్పించడం జరిగిందన్నారు. అందరి సహకారంతో జాతరను విజయవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంపుల మోహన్, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, సొసైటీ చైర్మన్లు తక్కలపల్లి చందర్రావు, దోపతి జైపాల్రెడ్డి, మండల కో-ఆప్షన్మెంబర్ గుంషావలీ, సర్పంచ్లు జన్ను కుమారస్వామి, కత్తి దేవేందర్, బోయినపల్లి శ్రీనివాస్రావు, ఎంపీటీసీలు కొత్తూరి కల్పన మధుకర్, తాటికాయల రమేష్, ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్, నాయకులు పల్లకొండ సురేష్, దుప్పెల్లి కొమురయ్య, మరుపట్ల నరేష్, సింగారపు రాజు, అరుణ ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో మకర జ్యోతి సందర్శణ

నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ దర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండ మాధవశంకర్ గుప్తా నిర్వాహణలో మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని అయ్యప్పస్వామి జ్యోతి దర్శనం కార్యనిర్వహణలో స్వామివారి ఆభరణాలను పూజలు నిర్వహించగా నగరంలో ర్యాలీగా ఆలయాన్ని సందర్శించుకొని జ్యోతి దర్శనం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్గుప్తా, మాదారపు చంద్రశేఖర్గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్తా, మాదారపు చంద్రశేఖర్గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్యగుప్తా, చింతల కమలాకర్రెడ్డి, అపరాధ కుమారస్వామి, సైఫా సురేష్, ఆలయ సేవకులు కమిటీ బృందం గురుస్వాములు, ఆలయ అర్చకులు గుమస్తా, దేశి రాము, భక్తులు, మహిళలు అయ్యప్ప మాలాదార స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బాదిత కుటుంబాలను పరామర్శించిన రేవూరి



నెక్కొండ, జనవరి 14, ప్రభాతవార్త

44వ డివిజన్ కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ నానమ్మ జలగం సుగుణమ్మ పరమపాదించగా నెక్కొండ మండలం రెడ్లవాడలోని వారి స్వగృహములో పది రోజుల కార్యక్రమంలో పాల్గొని సుగుణమ్మ గారి చిత్రపటానికి పూలమాలతో నివాళ్లర్పించి వారి కుమారుడు జలగం రంజిత్ తండ్రైన చలపతిరావును పరామర్శించి వారు కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. అనంతరం బొల్లికుంట గ్రామానికి చెందిన బాజాపా సీనియర్ నాయకులు బక్షానాయక్, కుమారుడికి ప్రమాధవశాత్తు కాలు విరగగా వారి కుటుంబాన్ని పరామర్శించి నెక్కొండ పట్టణంలో కొన్ని రోజుల క్రితం మృతిచెందిన బండి దూడయ్యల కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సంతోష్నాయక్, బిజెపి సీనియర్ నాయకులు అంబాల రాంగోపాల్గౌడ్, కాసుల రత్తయ్య, మాజీ సర్పంచ్ పులి ప్రసాద్, మాజీ ఎంపిపి చల్ల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితులకు ఆర్థిక చేయూత

-మానవత్వం చాటుకున్న పద్మశాలి సంఘం



చర్ల, ప్రభాతవార్త :

నిరుపేదలకు, విద్యార్థులకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మేమున్నామని ముందుకు వచ్చి ఆర్థిక చేయూతనందిస్తూ పలువురు మన్ననలు పొందుతున్నారు. చర్ల మండలంలోని పద్మశాలి సంఘం. శనివారం విజయకాలనీ గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితురాలు తోటమళ్ళ ప్రభావతికి రూ.50వేలు అందజేసి తమ పెద్ద మనస్సును చాటుకున్నారు. అదేవిధంగా గత వారం క్రితం తాటిగుంపుకు చెందిన గంధం సత్తిరాజు, ఆదిలక్ష్మి దంపతులకు చెందిన వరికుప్ప దగ్ధమైంది. పంట చేతికి వచ్చిన సమయంలో ప్రమాదవశాత్తు ఇలా జరగడం కుటుంబసభ్యులు తీవ్ర మనోవేదను గురయ్యారు. వారికి పద్మశాలి సేవా సంఘం తరుపున రూ.6వేల విలువ గల బియ్యం, కిరాణా, కూరగాయలు, మరియు కొంత నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో శేశెట్టి సాంబశివరావు, దొడ్డి తాతారావు, ఈర్నీ క్రిష్ణమోహన్, చింతనాగబాబు, నీలి ప్రకాష్, చింతా రామ్మోహన్, లింగమూర్తి, దొడ్డి రమణారావు, చిట్టిబోతుల వేణు, పాసిగంటి సంతోష్, దొడ్డి హరినాధవర్మ, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో ఘనంగా గోదాశ్రీకృష్ణ కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయ ఆవరణలో ధనుర్మాస మహోత్సవాలలో భాగంగా గోదా శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస మహోత్సవం చివరి రోజున స్వామి వారిని విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, యోత్రధారాణ, కంకణ ధారణ, యజ్ఞోపవేతధారణ, గోదా శ్రీకృష్ణ ప్రవరణలు, మంగళాష్టకాలు, మహాసంకల్పం, జిలకర్ర బెల్లం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా వేదపండితులు నిర్వహించారు. గోదాశ్రీకృష్ణకళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శేషం కిరణ్కుమార్ ఆచార్యులు, భార్గవాచార్యులు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్జ్ ప్రసాద్, పర్ణశాల గ్రామస్తులు కంటెం రాము దంపతులు, ఆలయ సిబ్బంది గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**చౌటుప్పల్, జనవరి 14 ప్రభాతవార్త**

వృద్ధులు, అనాథలకు సేవ చేయడమే తమ లక్ష్యమని ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు చైర్మన్ బోదుల మురళి అన్నారు. మురళి జన్మదినం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడంతో పాటు అత్యవసర స్థితిలో ప్రాణాలు కాపాడే విధంగా రక్తదానాలు చేస్తూ మరికొంత మందిని ప్రేరేపించే విధంగా సమాజంలో మార్పు దిశగా ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు పాటుపడుతుందన్నారు. ట్రస్టును స్థాపించిన అనతి కాలంలోనే వందకు పైగా వందకు పైగా అన్నదానాలు, 14 సార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చలి కాలంలో వృద్ధులకు తమవంతుగా దుప్పట్లను



అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్టు సహాయకులు రిజ్వాన్, బోదుల నరేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# సర్వీసు రోడ్డులో ప్రయాణికులకు అంతరాయం కలిగించొద్దు : ఎసిపి ఉదయ్‌రెడ్డి

**చౌటుప్పల్, జనవరి 14 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్టీసి బస్టాండ్ నుంచి వలిగొండ క్రాస్ రోడ్డు వరకు సర్వీసు రోడ్డులో అక్రమంగా ప్రయాణికులకు ఇబ్బంది కరంగా ఏర్పాటు చేసుకున్న తోపుడు బండ్లు, వాహనాలను చౌటుప్పల్ ఎసిపి ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం తొలగించి ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించారు. సర్వీసు రోడ్డులో ఏర్పాటు చేసుకున్న పూలు, పండ్లు, ఇతర చిరు వ్యాపారులకు అవగాహన కల్పించారు. వాణిజ్య సముదాయాల ముందు సైతం వాహనాలను క్రమ పద్ధతిలో ఉంచుకోవాలని, సర్వీసు రోడ్డు వెంట ప్రయాణించే ప్రయాణికులకు అసౌకర్యంగా రోడ్లపై వాహనాలను నిలుపరాదన్నారు. వెంటనే స్పందించిన పండ్లు, పూల బండ్ల నిర్వాహకులు తమ బండ్లను వెనక్కు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనిల్, సైదులు, సీత



పాండు, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్, ఆర్ఎస్ఐ జాని యాదవ్, సివిల్, ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు: రంగారెడ్డి

**మిర్యాలగూడ క్రైం, జనవరి 14 ప్రభాతవార్త**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం ఐద్వా, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి అని, ముగ్గుల ద్వారా మహిళల్లో సృజనాత్మకత చాటుకుంటారన్నారు. మహిలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డబీర్ భాస్కర్ మల్లేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, మంగారెడ్డి ,



పరశురాములు, అయూబ్, గాదె పద్మ, గోవర్ధని, బాబు, అరుణ, యాదగిరి

# క్రీడల్లో ప్రతిభ చూపి ఉన్నతస్థాయి ఎదగాలి: వైస్‌ఎంపిపి సైదులు

**దొండవారిగూడెం(మిర్యాలగూడరూరల్), జనవరి 14 ప్రభాతవార్త**

గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ చూపి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ మండల వైస్‌ఎంపిపి అమరావతి సైదులు అన్నారు. శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను స్థానిక సర్పంచ్ ఎలకాని సుజాతరమణ, జేత్యాతండా సర్పంచ్ పాశం నర్సింహ్మారెడ్డితో కలిసి ఆయన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గ్రామీణస్థాయిలో రాణించి జాతీయస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి-నకాక్ష పృధ్వీ టీమ్, ద్వితీయ-నూకల నవీన్‌టీమ్, తృతీయ- గుండ నాగరాజు, చతుర్థ త-నాగరాజు టీమ్‌లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుశీల, ఏడుకొండలు, దొండ శ్రీను, మంగమ్మ, మాజీ ఎంపిటిసి ఈశ్వర్‌నాయక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గోదాదేవి కళ్యాణం

**బొర్రాయిపాలెం(త్రిపురారం), జనవరి 14 ప్రభాతవార్త**

పవిత్ర దనుర్మాసం ముగింపు సందర్భంగా మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచి ఉన్న శ్రీదేవిభూదేవి సామ్మేత శ్రీ వెంకటేశ్వరస్వామి అలయ ప్రాంగణంలో శనివారం గోదాదేవి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా, కన్నులపండుగగా నిర్వహించారు. వేదపండితులు సంజయ్‌త్రిపాటి కిరణ్‌శర్మ, బినయ్‌కుమార్‌ల అధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దంపతులకు శ్రీరంగనాథునికి తన జీవితాన్ని అర్పించిన మహా భక్తురాలు గోదాదేవి అని అందులో భాగంగానే 30 రోజుల ధనుర్మాసంలో సాగే శ్రీ అండాల్ అమ్మవారి త్రిరూపావై అనంతరం గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాసం ముగిస్తుందన్నారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలచే వేసి కోలాటంతో అలయ ప్రాంగణం భక్తులతో కోలహాలంగా సందడిగా మారి పండుగ వాతావరణం నెలకొంది. ఈ ఉత్సవానికి బొర్రాయిపాలెంతో పాటు వివిధ గ్రామాల నుండి వందలాది మంది భక్తులు పాల్గొని స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**చౌటుప్పల్, జనవరి 14 ప్రభాతవార్త**

దివీస్ ల్యాబోరేటరీస్ ఉద్యోగులు దివ్వెల నాగేశ్వరరావు, రామకృష్ణ సహచర ఉద్యోగుల సహకారంతో మండలంలోని దివ్యాంగులకు సమకూర్చిన నిత్యవసర వస్తువులను ఎస్ఐ సైదులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ అంగవైకల్యంతో మనో ధైర్యాన్ని కోల్పోవద్దని, దాతల సహకారం, మనో నిబ్బరంతో ముందుకు సాగాలన్నారు. దివ్యాంగులకు సేవ చేయాలన్న లక్ష్యంతో నిత్యవసర సరుకులను సమకూర్చిన దాతలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దివీస్ ఉద్యోగులు ఎస్.కృష్ణం నాయుడు, చిన్నబాబు, శివరాం, తాతారావు, దుర్గారావు, సురేష్, ప్రసాద్, భుజంగరావు, లక్ష్మీనారాయణ, కృష్ణ, కత్తుల బాలక్రిష్ణ, సంజీవ మహేష్, రవీందర్, సంపత్, వినోద్ తదితరులున్నారు.

# డివైఎఫ్ఐ, ఐద్వాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**చౌటుప్పల్, జనవరి 14 ప్రభాతవార్త**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని డివైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐల సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్‌లోని పలు వార్డుల్లో ముగ్గులు, కబడ్డీ, క్యారంబోర్డు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు దేప రాజు, ఎండి.ఖయ్యూంలు మాట్లాడుతూ యువతీ, యువకులు ఉత్సాహవంతంగా పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు సుర్కంటి బలారాంరెడ్డి, నరేష్, ఆజం, భరత్, నరేష్, ఐద్వా నాయకురాలు ఎండి.రేష్మా, అండాలు, ఊదరి నవనీత, దాసరి ప్రకాష్, ఇట్టగోని విగ్నేష్, మనోజ్ తదితరులున్నారు.

# రైల్వే స్టేషన్‌కు వీధి దీపాలు ఏర్పాటు

**మిర్యాలగూడ రూరల్, జనవరి 14 ప్రభాతవార్త**



అంధకారంలో ఉన్న రైల్వే స్టేషన్ రోడ్డు గురించి ఇటీవల జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ లెక్చరర్ ముడుంబై రామానుజాచార్యులు ఇటీవల కేంద్ర రైల్వే మంత్రి వైష్ణవ్‌కి ఇమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. మెయిల్‌కి స్పందించిన మంత్రి గుంటూరు రేంజ్ రైల్వే ఉన్నతాధికారులను అప్రమత్తం చేయగా వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రక్షణ సౌకర్యం కోసం తక్షణమే లైట్లు ఏర్పాటు చేయడం పట్ల శనివారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్ మేనేజర్ తారకేశ్వరరావుని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# కంటి వెలుగు విజయవంతం చేసే దిశగా పూర్తి స్థాయి చర్యలు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥జి.సి. సుబ్బరాయుడు**

హాజీపూర్, (ప్రభాతవార్త): జిల్లాలో ఈ నెల 18వ తేదీన ప్రారంభం కానున్న కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంటి వెలుగు సంబంధిత సామాగ్రిని పంపిణీ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా॥జి.సి.సుబ్బరాయుడు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కేంద్ర ఔషధ గిడ్డంగి వద్ద జిల్లాలో కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయి విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో 40 వాహనాలు ఏర్పాటు చేసి వాటికి బ్యానర్లు కట్టడం జరిగిందని తెలిపారు. 2లక్షల 40వేల కం పత్రాలు, 2లక్షల 40వేల ఇంటింటి ఆహ్వాన పత్రాలు, 1లక్షా 20వేల పేషంట్ రికార్డ్ ఫైళ్లు, 40 రోల్ అప్ స్టాండ్లు, 240 సెట్ల బ్యానర్లు, 640 తెలుగు, 20 ఉర్దూ, 20 ఇంగ్లీష్ చేతి పుస్తకాలు, 40 స్లాండ్లతో కూడిన ఏ.ఆర్.మిషన్లు, 40లెన్స్ బాక్సులు, 40 కంటి వెలుగు కిట్ బ్యాగులు, 22వేల 751 అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శిబిరాల నిర్వహణ, కార్యచరణ, పరీక్షలపై వైద్యాధికారులు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న



ప్రతి శిబిరం పర్యవేక్షణ కొరకు ఒక అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డా॥ఫయాజ్, ప్రోగ్రాం అధికారులు డా॥నీరజ, డా॥అనిత, మంచిర్యాల, బెల్లంపల్లి ఉపవైద్యాధికారులు డా॥ విజయనిర్మల, విజయ పూర్ణిమ, ఆప్తాల్మిక్ అధికారి శంకర్, జిల్లా ఫార్మసిస్టు శ్రీనివాస్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్

రామకృష్ణాపూర్, (ప్రభాతవార్త):



రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో శనివారం జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మందమర్రి మండల స్థాయి జూనియర్స్, సబ్ జూనియర్స్‌తో కబడ్డీ టోర్నమెంట్ హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో మొత్తం 15 టీమ్స్ పాల్గొన్నారు. జూనియర్స్, సబ్ జూనియర్స్ విభాగాలలో గెలుపొందిన మొదటి రెండు జట్లకు నగదు బహుమతితో పాటు షీల్డ్స్ కూడా ఇవ్వడం జరిగింది. జిఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలందరికి ఆహ్లాదకరమైన వాతావరణంలో వారిని ప్రోత్సహించాలని ముఖ్య ఉద్దేశ్యంతో ఈ యొక్క కబడ్డీ టోర్నమెంట్‌ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు చదువుతో పాటు ఆటలు కూడా ఆడాలని ఇంట్లో సెల్ ఫోన్‌కి పరిమితం కాకుండా ఆవుట్ డోర్ గేమ్స్ ఖచ్చితంగా ఆడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సమ్మయ్య, గోపతి రాజయ్య, రఘునాథ రెడ్డి, మహంకాళి శ్రీనివాస్, పల్లె రాజు, బూడిగె శ్రీనివాస్, పొన్నాల సాగర్, నూనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ గ్రూప్స్-స్మార్ట్ టీమ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

బెల్లంపల్లి, (ప్రభాతవార్త):



ఇటీవల పక్షవాతానికి గురైన రంగపేట(బెల్లంపల్లి) గ్రామానికి చెందిన నాగుల నారాయణ (వృత్తి: ఆటో డ్రైవర్) జైభీమ్ గ్రూప్స్-స్మార్ట్స్ టీమ్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఒకవైపు పక్షవాతం వలన తీవ్ర అనారోగ్య సమస్యలతో, మరోవైపు ఉపాధి కోల్పోయి ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న నాగుల నారాయణ కుటుంబానికి జైభీమ్ గ్రూప్స్-స్మార్ట్స టీమ్ తరుపున 15వేల రూపాయలు, వేల్పుల నరేష్ తరుపున 5వేల రూపాయాలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి అడ్వకేట్ మాదరి రాకేష్ మాట్లాడుతూ నాగుల నారాయణ బాగోగులు చూసుకోవడానికి, కాలేజికి వెళ్ళడానికి ప్రయాణ ఖర్చులు లేని కారణాలతో చదువు మధ్యలో ఆపేసి ఇంటి వద్దనే ఉంటున్న నారాయణ ఇద్దరి కూతుర్లకు భరోసా కల్పిస్తూ వారికి వెంటనే ఒక సైకిల్ డొనేట్ చేస్తున్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూపాక చంద్రశేఖర్, బోగె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరె సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త):



కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్‌లోని ఛత్రపతి శివాజీ భవన్‌లో ఆరె సంక్షేమ సంఘం 2023 నూతన క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరాం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు దాస్ పల్లి దాదారావులు శనివారం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు కోటే బిక్కాజి డివిజన్ అధ్యక్షుడు బోర్కుటే తిరుపతి డివిజన్ ఉపాధ్యాక్షుడు బొట్టుపల్లి అన్నారావు, ప్రధాన కార్యదర్శి నాగపురి మారుతి, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు గెడేకార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## చైనామాంజాలను వినియోగిస్తేచర్యలు తప్పవు

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త):

సంక్రాంతి పండగను పురస్కరించుకొని గాలిపటాలను ఎగిరవేసే వారు చైనా మాంజాలను వినియోగించకూడదని ఆసిఫాబాద్ సిఐ రాణాప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా చైనా మాంజాలను వినియోగించినట్లయితే అట్టి వ్యక్తిల పైన తీవ్రమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు దీనిని గమనించాలని కోరారు. అదే విధంగా ఇతర ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో విలువైన వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవాలని తెలిపారు. ఒకవేళ ఊర్లకు వెళ్తే సమీప పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## బాలుర పాఠశాల మైదానంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

మంచిర్యాల, (ప్రభాతవార్త):



భోగి పండుగను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని బాలుర పాఠశాల మైదానంలో వాకర్స్ క్లబ్, ఓం అష్టోత్తర యోగా ఫిట్ వారి ఉమ్మడి ఆధ్వర్యంలో ఘనంగా భోగి మంటలు నిర్వహించారు. భోగి పండుగను పురస్కరించుకొని సభ్యులందరు ఉదయం 5గంటలకు మంగళ స్నానాలు ఆచరించి, తెలుగు సంక్రాంతి పండుగ సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా తెలుపు పంచకట్టుతో అందరూ హాజరై, పూలతో ముగ్గులు వేసి, భోగి మంటలు వేస్తూ పండుగ యొక్క విశిష్టతను కులమతాలకు అతీతంగా తెలియజేస్తు, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సందెల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి వేముల వీరస్వామి, యోగా గురువు గుండా విజయ్ కుమార్ ఆర్య, యోగా ఫిట్ అధ్యక్షులు ముక్త వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కోడూరి శ్రీనివాస్, వాకర్స్ క్లబ్ సభ్యులు యోగ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాఘవేంద్ర లిటిల్ హన్స్‌పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు

జన్నారం, (ప్రభాతవార్త):



రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాలలోని విద్యార్థినిలు రకరకాల ముగ్గులతో పాఠశాల మొత్తం రంగు లమయం చేశారు. పిల్లలు వివిధ వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. ఒకవైపు గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసి ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ పిల్లల వేషధారణలను చూసి ఈ పండుగ సమయంలో పల్లెలలో కనిపించే పండగ వాతావరణం ఇక్కడ కనిపిస్తుందని, ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎర్ర సంపత్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త):

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ బంగళ గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులను వేశారు. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ హరీష్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ గెలుపొందిన వారితో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాడి దీపక్, నూనె సంపత్‌కుమార్, రావుల నరేష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## నాక్ మీటింగ్‌కు విద్యార్థులు హాజరుకావాలి

కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త):

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కాగజ్‌నగర్ ఎస్‌కెఈ డిగ్రీ కళాశాల స్టడి సెంటర్‌లో డిగ్రీ అడ్మిషన్లు పొందిన 1,2,3వ సంవత్సరం రెగ్యూలర్, పూర్వ విద్యార్థులు ఈనెల 17న జరిగే నాక్ మీటింగ్‌కు హాజరు కావాలని స్టడి సెంటర్ కోఆర్డినేటర్ తూమూరు దత్తాత్రేయ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారుల ఆదేశానుసారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే మీటింగ్‌కు విద్యార్థులు తప్పక హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు సెల్ నెం. 9866398678ను సంప్రదించాలన్నారు.

## వివేకానంద విగ్రహస్థాపనకు భూమిపూజ

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



పట్టణంలోని సర్‌సిల్క్‌లో రామకృష్ణ మఠం (రామకృష్ణ వివేకానంద సెంటర్)లో ఏర్పాటు చేసిన వివేకానంద జయంతి కార్యక్రమంలో భాగంగా హోమం, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సిర్పూర్ నియోజకవర్గ భాజపా నాయకుడు డాక్టర్ హరీష్‌బాబు నూతన వివేకానంద విగ్రహ స్థాపన కోసమై భూమిపూజ నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వివేకానందుని స్పూర్తితో ముందుకు సాగాలని, బంగారు భవిష్యత్ నిర్మించుకోవాలని, భారతజాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వివేకానంద సెంటర్ అధ్యక్షుడు ఎస్‌కె మోది, మహేష్ సర్కార్, మాజీ కౌన్సిలర్ బాల్క శ్యామ్, సంతోష్ ఠాకూర్, కౌశిక్ భట్టాచార్య తదితరులు పాల్గొన్నారు.

## కాపువాడలో ఘనంగా గోదా రంగనాథ కళ్యాణం



కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని కాపువాడలో కొలువుదీరిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు విశేషంగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రతీ ఏటా స్వామివారి కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గోదా రంగనాథ కళ్యాణం

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి శివపంచాయతన క్షేత్రంలో శనివారం ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం ఆలయంలో స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించినట్లు ఆయల కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 17న ఈస్‌గాం శివమల్లన్న జాతర బహిరంగ వేలం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న దేవాలయంలో ఫిబ్రవరి 18వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతర బహిరంగ వేలంను ఈనెల 17వ తేది మంగళవారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహణాధికారి వేణుగోపాల్ గుప్తా శనివారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. టెంకాయలు, ప్రసాదాముల విక్రయము, తై-బజార్ నిర్వహణ, పాలు పత్రి విక్రయము, కొబ్బరి ముక్కలు ప్రోగుచేసుకొనుటకు, వాహనముల పార్కింగ్ నిర్వహణ, బియ్యం, బెల్లంకు బహిరంగ వేలంను దేవాదాయ ధర్మాదాయ అధికారుల సమక్షంలో శివమల్లన్న దేవాలయం నందు మధ్యాహ్నం 2 గంటల నుండి దశల వారిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గొనే వారు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, చిరునామా ధృవీకరణ పత్రం (ఆధార్/రేషన్‌కార్డు), బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ ప్రతులు సమర్పించాల్సి ఉంటుందని వేలం పాటకు ముందుగా రూ. 20 వేలు డిపాజిట్ రూపంలో నగుదు చెల్లించవల్సి ఉంటుందని వేలంకు సంబందించిన షరతులు ముందుగానే తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు బహిరంగ వేలంలో పాల్గొనాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మిగతా వివరాలకు సెల్ నెం. 9866517353, 961807962కు సంప్రదించాలని తెలిపారు.

## గతంతో పోలిస్తే... గిరాకీ అంతంతే..!

చిట్యాల రూరల్, జనవరి 14 ప్రభాతవార్త



పంట ఇంటికి వచ్చాక చేసుకునే పండుగ సంక్రాంతి. ఈసారి పండుగ ఉత్సాహంగా జరుపుకునే పరిస్థితి లేదు. పత్తి పంట చేతికొచ్చినా ధర లేకపోవడంతో చాలా మంది రైతులు విక్రయానికి ముందుకు రావడం లేదు. దీంతో ఈసారి రైతు కుటుంబాల వద్ద డబ్బు చేతిలో లేకపోవడంతో సంక్రాంతి సరుకులు కొనడానికి ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా నువ్వులు, వంట నూనెలు, ఇతర సరుకుల ధరలు పెరిగిపోయాయి. నువ్వులు కిలో రూ. 200 నుండి 210 వరకు ధర ఉండగా వంట నూనె కిలో రూ. 180 వరకు ఉంది. దీని ప్రభావం వ్యాపారాలపైనా పడింది. గతేడాదితో పోలిస్తే సరుకుల ధరలు 40 నుండి 60 శాతం వరకు పెరిగాయి. మూడు, నాలుగు కెజిల నువ్వులు కొనేవారు ప్రస్తుతం ఒకటి, రెండు కిలోలతో సరిపెట్టుకుంటున్నారని వ్యాపారులు విమర్శిస్తున్నారు. గతేడాది పండుగకు రూ. 2 లక్షల పైచిలుకు సరుకులు అమ్మగా ఈ సారి లక్ష రూపాయల గిరాకీ కూడా కాలేదని, రెండు క్వింటాల నువ్వులు అమ్మిన చోట ఒక క్వింటా కూడా అమ్మలేదని మండల కేంద్రంలోని కిరాణ వ్యాపారి ఒక వివరించారు. నోములు, రంగులు, ఇతర సరుకుల గిరాకీ కూడా ఆశించిన మేరకు లేదని సంబంధిత వ్యాపారులు పేర్కొంటున్నారు.

## ఘనంగా భోగి పర్వదిన వేడుకలు

చిట్యాల రూరల్, జనవరి 14 ప్రభాతవార్త

మండలంలో భోగి పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేకువజామున మహిళలు వాకిళ్లలో రంగు రంగుల ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టారు. ప్రధాన వీధుల్లో భోగి మంటలు వేసుకున్నారు. చలి కూడా తీవ్రంగా ఉండడంతో తెల్లవారే వరకు భోగి మంటలు వేసి కాపుకున్నారు. ఆలయాలను సందర్శించి ధనుర్మాస వేడుకల్లో పాల్గొన్నారు. భోగభాగా ్యలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రారి ్ధంచారు. గోదాదేవి కళ్యాణంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఇళ్లల్లో పిల్లలకు భోగి పళ్లు పోశారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ హరిహర భజన మండలి ఆధ్వర్యంలో ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు గుజ్జరి యాదగిరి, కార్యదర్శి చల్లమల్ల అండాలు, దేవస్థాన పంతులు ఏలేశ్వరం అమరేష్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

నూతనకల్, జనవరి 14, ప్రభాతవార్త:



క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని స్నేహ బావాన్ని పెంపొందిస్తాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ఆరాధ్య పౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజులు అన్నారు శనివారం మండల పరిధిలోని శిల్పకుంట్లలో ఎస్‌ఎఫ్‌ఐ డివైఎఫ్‌ఐ ఆద్వర్యంలో నిర్వహించిన గ్రామీణ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల నాయకులు అలిపురం సంజీవరెడ్డి, బొజ్జ శ్రీను, నాయకులు కుసు సైదులు, తొట్ల లింగయ్య, సోమయ్య, తిరుమల్లేష్, సందీప్, డివైఎఫ్‌ఐ నాయకులు బాణాల శివారెడ్డి, బాస్కర్‌రెడ్డి, తొట్ల హరీష్, ఆరోగ్య ఫౌండేషన్ సభ్యులు కృష్ణ, గొడిశాల లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న గేర నరసింహ

మునుగోడు, జనవరి 14 ప్రభాతవార్త

రంగారెడ్డి జిల్లా మన్నెగూడలోని బిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న టిఎస్ యుటిఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నరసింహ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల



పాటు జరుగుతున్న ఈ రాష్ట్ర మహాసభల్లో మొదటి రోజు ముఖ్య అతిధులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కేరళ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కె. శైలజ, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌లు పాల్గొన్నారన్నారు. తక్షణమే బదిలీలు, పదోన్నతుల షెడ్యూలును విడుదల చేసి దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేసి, కనీస పెన్షన్‌కు హామీ లేని నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం

మునుగోడు, జనవరి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో శనివారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయక స్వాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లమల్ల నర్సింహారెడ్డి నిర్మల దంపతులు హాజరై పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సురిగి నరసింహ, ఆలయ చైర్మన్ బోయ గాలయ్య, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, వార్డు సభ్యులు మునుకుంట్ల భూపాల్, పంతంగి రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### ...ఆర్డివో జయచంద్రారెడ్డి

*తిప్పర్తి,14జనవరి,ప్రభాతవార్త:*

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని నల్లగొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం సంక్రాంతి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూ వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో 10 గ్రామాలలోనిర్వహించిన ముగ్గులు,క్రికెట్ టోర్నమెంట్ పోటీల విజేతలకు ఆయన బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు జనవిజ్ఞాన వేదిక ,ఈతరం యూత్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు.మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబించేలా ముగ్గుల పోటీలు నిర్వహించడం,అదేవిదంగా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందేలా క్రీడా పోటీలు నిర్వహిండం శుభపరిణామం అన్నారు.మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుదాకర్రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు ,మూడనమ్మకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సి బాధ్యత యువతపై ఉందన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, మన్నెం భిక్షం,భీమగాని గణేష్,తుమ్మల పద్మ, ఊట్కూరుమధుసూదన్రెడ్డి, దండంపల్లి సరోజ, ఆకటి లింగయ్య, గంటకంపు రమణయ్య, జంజరాల సైదులు,రాకేష్రెడ్డి మైల సైదులు,సురేష్, గౌతమి, ఉమా,భిక్షం,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*మోతె, జనవరి 14, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన ఓర్సు రమేష్ అతని భార్యదేవి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ వారి ఆదేశానుసారం వారికి కుటుంబానికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు 10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

*నూతనకల్, జనవరి 14, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచి తీగల కరుణశ్రీ గిరిధర్రెడ్డి ఆద్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, బాలికలు ఈ ముగ్గుల పోటీలో ఉత్సామంగా పాల్గొని ముగ్గులను శోభాయమానంగా వేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం వలన అందరిలో స్నేహబావం పెంపొందుతుందని పండుగ సమయాల్లో మహిళలంతా ఉత్సాహంగా ఉంటారని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు అంజయ్య, నాయకులు సామ ఉపేందర్రెడ్డి, పజల్ రెహమాన్, గ్రామ పెద్దలు, మహిళలు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఖడ్గం బహుకరించిన అభిమాని



*నల్లగొండఅర్బన్,14 జనవరి,ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్రెడ్డికి వీరాభిమాని ఖడ్గం బహుకరించారు.హైద్రాబాద్ నిమ్స్ హాస్పిటల్ వాటర్ నారాయణ భోగి పండుగ సందర్భంగా శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో భూపాల్రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపి,ఖడ్గం బహుకరించారు. నల్లగొండలో ఎమ్మెల్యే చేస్తున్నఅభివృద్ధి, ప్రజలకు చేస్తున్న సహకారాన్ని చూసి ఆయనకు వీరాభిమానినయ్యానని నారాయణ తెలిపారు.ఆయన ఆయురారోగ్యాలతోఉండాలని, జిల్లా అభివృద్ధికి తోడ్పడుతూ ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ద్వారా నల్లగొండ జిల్లానుండి ఏ పేషెంట్ వచ్చినా వాళ్లకు నిమ్స్ హాస్పిటల్లో ఉంటూ సేవచేయడానికి సిద్దంగా ఉన్నానని అన్నారు.

## పూజిత అపార్ట్మెంటులో రంగవల్లులు

*నల్లగొండ కల్చరల్,14జనవరి,ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణంలోని పూజిత అపార్ట్మెంట్లో శనివారం భోగి సందర్భంగా నిర్వహించిన రంగవల్లుల కార్యక్రమంలో మహిళలు, చిన్నారు పాల్గొని ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ అధ్యక్షుడు లెంకల సురేందర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి కత్తుల రవీందర్, ఆరోగ్యం, యాదయ్య,శ్రీశైలం, శ్రీరాములు, శోభారాణి ,స్వరూప,ఎర్ర సుశీల,కళ్యాణి, శకుంతల,విజయ,సులోచన, కె.సుజాత,గ్రీష్మ,కమిటి సలహాదారులు, ముఖ్యులు పాల్గొన్నారు.

## భోగి పండుగ వేడుకలు

*నల్లగొండఅర్బన్,14 జనవరి,ప్రభాతవార్త:*

బిజెపి ఫ్లోర్లీడర్ బండారు ప్రసాద్ నివాసంలో భోగి పండుగ వేడుకలు శనివారం ఆనందోత్సాహాలతో వైభవంగా నిర్వహించారు. బంధుమిత్రులు ,కుటుంబ సభ్యులతో కలిసి భోగిమంటలు వెలిగించి ఉత్సాహంగా గడిపారు. హరిదాసు కీర్తనలు, సంక్రాంతి పాటలతో పండుగ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి , సంప్రదాయాలను పండుగలు ప్రతిబింబిస్తాయని,భోగిమంటలు, పిండివంటలు,గోపూజతో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకోవడం తెలుగు ప్రజల ఆనవాయితీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్గౌడ్,డాక్టర్ పుల్లారావు, బొజ్జనాగరాజు, గుర్రం వెంకన్న, వేమిరెడ్డి శ్రీనివాస్రెడ్డి, శ్రీనివాస్రావు,డాక్టర్ అనిత,ఆంజనేయులు, శ్రీనివాస్, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు మృతి

*తిప్పర్తి,14జనవరి,ప్రభాతవార్త:*



తిప్పర్తి మండల ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్టు నీల హరి కుమార్ (52)శనివారం మృతి చెందారు.శనివారం మాద్యాహ్న ఛాతిలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు చికిత్స నిమిత్తం నల్లగొండలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లగా హరికుమార్ అప్పటికే హరికుమార్ చనిపోయినట్లు వైద్యులు తెలపడంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగారు..గత 12సంవత్సరాలుగా జర్నలిస్టుగా సేవలందిస్తున్నారు. పత్రికారంగానికి వారు చేసిన సేవలు మరువలేనివని, హరికుమార్ మరణం తీరని లోటని మండల జర్నలిస్టులు అన్నారు.హరికుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## బిసిల కులగణన కోరుతూ సిఎంకు లేఖలు

*మిర్యాలగూడ అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా బీహార్ తరహాలో తెలంగాణలో బిసిల కులగణన చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిఎం కెసిఆర్కు ఉత్తరాల ద్వారా విన్నవించినట్లు పేర్కొన్నారు. ఈనెల 21న నుండి బీహార్లో కుల గణన ప్రారంభం కానుందని, దీన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అదర్శంగా తీసుకోవాలని కోరారు. కులగణ ద్వారా అయా కులాల అర్థిక సామాజిక పరిస్థితులు గుర్తించి తగిన ప్రాధాన్యత ఇస్తాయన్నారు. రాష్ట్రంలో కోటి మంది బిసి మహిళలు ఓటు హక్కు కలిగి ఉన్నప్పటికీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఒక్క బిసి మహిళకు కూడా ప్రాతినిద్యం దక్కపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, నాగేశ్వర్రావు, రవి, ఫారూక్, జయరాజ్, మురళీ, మురళిముదిరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాచందర్నాయక్ కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం, జనవరి 14 ప్రభాతవార్త*



ట్రైకార్ చైర్మన్ రాంచందర్నాయక్ కుటుంబాన్ని శనివారం మండలంలోని సత్యంపాడ్ గ్రామంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు, అగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్రెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్రెడ్డి తదితరులు పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతకు ముందు శివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట చిట్టిబాబు, ఎండి షోయబ్, సర్పంచ్ రవీందర్నాయక్, జానయ్య, లింగమంతుల స్వామి దేవస్థానం చైర్మన్ కోడి సైదయ్య, వై.వెంకటేశ్వర్లున్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భోగివేడుకలు

*నల్లగొండఅర్బన్,14 జనవరి,ప్రభాతవార్త:*



భోగి సందర్భంగా శనివారం నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో భోగి వేడుకలను కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులతో కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా నల్లగొండ ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మనిషిలో కోపం, ద్వేషం, స్వార్థం, సంకుచితత్వం నశించాలని,ప్రేమ,కరుణ,ఆత్మీయత,త్యాగం ,సహనం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ వేడుకలలో గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్రెడ్డి,కనగల్ ఎంపిపి కరీంపాషా, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి,దోటి శ్రీనివాస్, పట్టణ పార్టీ కార్యదర్శి భువనగిరి దేవేందర్,అధికార ప్రతినిధి సంధినేని జనార్ధన్రావు, గుండ్రెడ్డి యుగంధర్రెడ్డి, రావుల శ్రీనివాస్రెడ్డి, జొన్నలగడ్డ శేఖర్రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు దుబ్బరూప, ఏఎస్ చక్రవర్తి, పాలకూరి యాదయ్య, వీరాచారి,వీరమల్ల బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాలను ప్రభావితం చేసే విధంగా ఖమ్మం సభను జయప్రదం చేయండి

**ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్**

తుంగతుర్తి, జనవరి 14, ప్రభాతవార్త: దేశ రాజకీయాలలో ప్రభావితం చేసే విధంగా ఖమ్మంలో ఈ నెల 18న జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బహిరంగ సభకు నియోజకవర్గం నుండి 25 వేల మందికి పైగా కార్యకర్తలు తరలివెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పులు తెచ్చేందుకు కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ స్థాపించారని, సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి గడపకు చేరుస్తూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అద్యక్షులు రజాక్, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, నాయకులు గుడిపాటి సైదులు, తాటికొండ సీతయ్య, కటకం వెంకటేశ్వర్లు, గుండగాని రాములుగౌడ్, పులుసు యాదగిరితో పాటు వివిధ మండలాల జడ్పిటీసీలు,



బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు పీఏసీఎస్ చైర్మన్‌లు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తలు పాల్గొన్నారు.

# భోగభాగ్యాల భోగి అష్టైశ్వర్యాల సంక్రాంతి

## పల్లెల్లో మొదలైన పండుగ సందడి

## నృత్యాలతో సందడి చేసిన రైతులు, యువత

**పెన్‌పహాడ్, జనవరి 14, ప్రభాతవార్త:**

రైతులకు, పల్లె వాసులకు ప్రీతి కరమైన సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లెలలో నూతన శోభ సంతరించుకుంది. పట్నాల నుండి పల్లెలకు చేరుకున్న ప్రజలు ఆటా, పాటలతో సందడి చేస్తున్నారు. పిండి వంటలు, బోగీ మండటల చుట్టూ జాన పద పాటలకు నృత్యాలు చేస్తూ బోగీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పెన్‌పహాడ్ మండలం నాగుల పహాడ్ పంచాయితీ పరిధిలోని దుబ్బగూడెం గ్రామంలో రైతులు, యువత బోగీ పండుగ వైభవంగా జరుపుకున్నారు. పంటలను చీడ పీడల నుండి





రక్షించాలని ప్రార్ధిస్తూ, సంప్రదాయ బద్దంగా పూజలు చేసి బోగీ మంటలు వేశారు. గ్రామంలో రైతులు, యువతీ, యువకులు ఒక చోట చేరి చేసిన నృత్యాలు ఆకట్టుకున్నారు. మహిళకు ప్రతికరమైన పండుగ సంక్రాంతి అందుకే రంగురంగుల ముగ్గులను వేసి చూపరుల మనస్సును ఆకట్టుకుంటారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆయా గ్రామంల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన మహిళలకు బహుమతులు అందజేస్తారు. మండల ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్పిటీసీ మామిడి అనిత అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్

**ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్**

తుంగతుర్తి, జనవరి 14, ప్రభాతవార్త: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తెలంగాణ రాష్ట్రం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆ గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ వార్డు మెంబర్లుతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు సాయిబాబా గుడిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామంలో డప్పు చప్పుల్లు, కోళాట నృత్యాలతో ఎమ్మెల్యే, ఎంపీని ఎడ్లబండిపై ఊరేగిస్తూ గ్రామంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గ్రామాల అభివృద్ధి జరగలేదని అన్నారు. తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, రైతుబందు అద్యక్షులు ఎంఏ రజాక్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్‌పార్టీ మండల అద్యక్షులు తాటికొండ సీతయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములుగౌడ్,



గోపగాని రమేస్‌గౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, కటకం వెంకటేశ్వర్లు, మహిళా సంఘం అద్యక్షురాలు తునికి లక్ష్మమ్మ, తునికి సాయిలు, ఎంపీటీసీ గుండగాని వీర సోములు, ఉపసర్పంచ్ వాసబోయిన వెంకన్న, యాకయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం



**అర్వపల్లి, జనవరి 14, ప్రభాతవార్త:**

జాజిరెడ్డిగూడెం శ్రీ యోగానంద లక్ష్మీనరసిహస్వామి దేవాయలంలో గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం మహిళలు మంగళహారతులతో దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం దేవాలయ పూజారులు గోదాదేవి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి రామరాజు, అమృత రావు, రామరాజు రమణ, సుతారపు సోమశేఖర్, ఎంపీటీసీ నర్సింగ నాగమ్మ, శ్రీనివాస్‌గౌడ్, దాసరి సోమయ్య, కీర్తి వెంకటేశ్వర్లు, కోటమర్తి మల్లయ్య, కుంబం మల్లయ్య, శిగ రవి, సుతారపు పిచ్చయ్య, పున్న హరి, మీలా బిక్షం, మీలా వెంకన్న, కొండకింది వెంకటరెడ్డి, పూజారులు రాంబాబు, అయ్యాగారు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

**పెన్‌పహాడ్, జనవరి 14, ప్రభాతవార్త:**



క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందించి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మహమ్మదాపురం సర్పంచ్ కొండేటి రజిని సుధాకర్ అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మొహమదాపురం గ్రామంలో నిర్వహిస్తున్న కీర్తి శేషులు గుండు వెంకన్న జ్ఞాపకార్ధం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శనివారం తన భర్త టీఆర్ఎస్ నాయకులు కొండేటి సుధాకర్ చేతుల మీదుగా క్రీడలను ప్రారంభించి ఈ సందర్భంగా రజిని సుధాకర్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో టోర్నమెంట్ కొనసాగించాలని క్రీడలతో గెలుపు ఓటములను సమానంగా బావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి: డాక్టర్ ఆశ్రీత



**నూతనకల్, జనవరి 14, ప్రభాతవార్త:**

ఈ నెల 18 నుంచి జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైధ్యాదికారి డాక్టర్ కీసర ఆశ్రీత కోరారు. శనివారం మండల కేంద్రంలోని, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో పరీక్షలు నిర్వహించి మందులతో పాటు అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తారమ్మ మాణిక్యమ్మ, జ్యోతి పుష్ప, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి బండిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నేతలు



**వీణవంక, ప్రభాత వార్త:** కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ని శనివారం కరీంనగర్ పట్టణంలోని ఎంపి నివాసంలో వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన మండల ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి మద్దుల ప్రశాంత్, బిజెవైఎం సెక్రటరీ గెల్లు ఓం ప్రకాష్ యాదవ్, అజయ్, రాజుతో పాటు గ్రామ బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని సిసి రోడ్డు, మురికి కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, గ్రామంలో నిర్మించే బిజెపి జెండావిష్కరణకు హాజరు కావాలని కోరగా సానుకూలంగా స్పందించాలని ప్రశాంత్ తెలిపారు.

# రైతులది సెంటు భూమి పోనివ్వను

మొదటిపేజీ తరువాయి..




శనివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. 20 ఏండ్లకోసారి మాస్టర్‌ప్లాన్ రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిస్తుందని, ఆ దిశలోనే ఓ సంస్థ సర్వే చేసిందని ఎమ్మెల్యే చెప్పారు. మాస్టర్ ప్లాన్ రూపొందించడంలో కొందరు అధికారుల పొరపాటు జరిగిందన్నారు. ఇది కేవలం ముసాయిదా మాత్రమేనని ఇందులో మార్పులు చేర్పులకు అవకాశం ఉంటుందన్నారు. అభ్యంతరాలకు 60 రోజుల టైం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. రాజకీయ అవకాశ వాదులు తమ పబ్బం గడుపుకోవడానికి రైతులను రెచ్చగొడుతున్నారని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. రైతులది సెంటు భూమి కూడా పోనివ్వనని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి అన్నట్లుగా నేనే భాధ్యత వహిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. గత కాంగ్రెస్ హయాంలో రూపొందించిన మాస్టర్‌ప్లాన్ తప్పుల తడకగా మార్చారని దీనితో ఎందరికో ఇంటి అనుమతులు రాక ఇబ్బందులు పడ్డారన్నారు. కొందరు ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా చేయాలంటూ రెచ్చ గొడుతున్నారని ,కాంగ్రెస్ ప్రభుత్వంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌పై మేము మీలాగా ప్రజలను రెచ్చగొట్టలేదని ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. జగిత్యాల శివారు గ్రామాలను మున్సిపాలిటీలో చేర్చాలని ప్రతిపాదనలు వచ్చాయని కానీ నేను ఒప్పుకోలేదన్నారు. కోరుట్ల, మెటుపల్లి, వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీ చుట్టుప్రక్కల గ్రామాలు చేర్చారన్నారు. పంచాయతీలు ఉంటేనే స్వయం పరిపాలన ఉంటుందన్న అభిప్రాయం తనదని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు బొడ్ల జగదీష్, అల్లె గంగాసాగర్, అవారి శివకేసరి బాబు, నాయకులు వొళ్లం మల్లేషం, సింగారావు, వల్లెపు మొగిలి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్‌తో పాటు పలువురు ఉన్నారు.

## రక్షణతో డ్యామ్‌ల పనులను పూర్తి చేయాలి :
# రీజియన్ జీయం



**రామగిరి, జనవరి14, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని జిడికే 10వ, గనిలో డ్యామ్‌ల పనులను రక్షణలో పూర్తి చేయాలని రామగుండం రీజియన్ రక్షణ జీయం ఎంఎస్.సాంబయ్య శనివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో జిడికే 10వ, గని 3డ్రిప్ నార్త్ 59వ, లెవల్‌లో జరుగుతున్న వాటర్ డ్యామ్ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన 2వ, సిమ్‌లో ఉన్న బెల్ట్ టన్నెల్ ఎక్స్‌ప్లోజీవ్ ప్రూఫ్ గోడను పరిశీలించి మాట్లాడారు. ప్రతిక్షణం రక్షణతో పనులను పూర్తి చేయాలన్నారు. పనులు నిర్వహించే క్రమంలో సంబంధిత అధికారులు ప్రతిక్షణం పర్యావేక్షించాలన్నారు. వారితో ఏఎల్‌పి ఎస్ఓటూ జీయం డి.భైద్య, ఏరియా రక్షణాధికారి సిహెచ్.వెంకటరమణ, మేనేజర్ పి.సుధాకర్, తదితరులున్నారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ జాబ్స్ మాఫియాలో సూత్రదారులెవరు..?

మొదటిపేజీ తరువాయి..

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇలా పెద్ద మొత్తంలో కోట్లాది రూపాయలు వసూలు చేసి నిరుద్యోగులు నిరాశతో ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న ఘటనలు జరగడం దాదాపు నాలుగు దశాబ్దాల కాలంలో ఇదే సంఘటనగా చెప్పవచ్చు. ఒక ఏడాది పాటు 390 మంది హమాలీ కార్మికులకు బదులుగా అంతకు రెండు అంతల మందికి గేట్ పాసులు ఇప్పించారు. అప్పుడు కొంత మందికి నెలలో 30 రోజులు గాకుండా కేవలం 15 నుంచి 20 రోజులు మాత్రమే పని కల్పించారు. ఆ పని చేసిన రోజులకు వేతనాలు కూడా సరిగా చెల్లించని కారణంగా ఆర్‌ఎఫ్‌సిఎల్ గేట్ ముందు ఎప్పుడూ ఏదో ఒక నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, వారం రోజులలో కనీసం రెండు, మూడు సార్లు జరిగిన ఉధంతాలు ఉన్నాయి. ఇలా ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో కార్మికులను సరఫరా చేసేందుకు అధికారికంగా టెండర్ సాధించిన ఫైవ్ స్టార్ లాజిస్టిక్స్ కంపెనీ నుంచి ఒక ఇద్దరు చోట నాయకులు ఒక రైతే కార్పొరేటర్ స్థానానికి పోటీ చేసి కేవలం ఒకే ఒక ఓటు తేడాతో ఓడిపోయింది ఒకరైతే... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతిలో ఓడిపోయిన టిఆర్ఎస్ నాయకులు ఒకరు. వీరిద్దరూ పెద్ద ప్రజాప్రతినిధికి అత్యంత ముఖ్యమైన నమ్మకస్థులయిన నాయకులు అని మనకు అవగతం అవుతుంది. ఇక వీరిద్దరూ రంగంలోకి దిగి దాదాపు 78 మంది బ్రోకర్ల ద్వారా ఎంత మంది వస్తే అంత మందికి గేట్ పాసులు ఇప్పించారు. ఇందులో క్షమించరాని నేరం ఏమిటంటే ఈ ఉద్యోగం రానున్న కాలంలో పర్మినెంట్ అవుతుందని, ఆర్‌ఎఫ్‌సిఎల్ క్వార్టర్ ఇస్తారని, ఇక్కడి స్కూల్‌లోనే మీ పిల్లలు చదువుతారని, అనేక మాయ మాటలు చెప్పి అమాయక నిరుద్యోగులను మోసం చేసినట్లు కథలు కథలుగా బాధితులు చెబుతున్నారు. ఈ సబ్ కాంట్రాక్టర్లు ఇద్దరు అందిన కాడికి అందినంత దోచారు. తీర అనుకున్నట్లుగానే ఒక సంత్సరం తరువాత గుజరాత్ రాష్ట్రానికి చెందిన చౌదరీ కంపెనీకి ఈ టెండర్ రావడం, ఆ కాంట్రాక్టర్ ఆయన సొంత కార్మికులను ఒక వంద మంది ప్రవేశం కావడం, ఈసబ్ కాంట్రాక్టర్లకు జారీ చేయించిన గేట్ పాసుల ద్వారా లోనికి అనుమతించక పోవడంతో వీరి మాయ బట్ట బయలు అయ్యింది. దరిమిలా ఈ కార్మికులలో ఆందోళనలు మొదలయ్యాయి. వాస్తవానికి ఒక ఏడాది కాలం పాటు ఉండే ఈ కాంట్రాక్ట కార్మికుల నియామకం కోసం జరిగిన ఈ ఎంపిక విషయంలో అనేక అవినీతి, అక్రమాలు జరిగాయని, ఇందులో ప్రధానంగా మోసపూరితమైన మాయ మాటలు కార్మికులకు పూర్తిగా అర్థం అయ్యింది. ఇక అప్పటి నుంచి ఈ ఆందోళనలు, ఆత్మహత్య యత్నాలు చావడం, ఆత్మహత్యలు ఆపే ప్రయత్నంలో అఖిల పక్షం కమిటీ ఇలా మొదలైనవి. కానీ దళారుల పేర్లను గోప్యంగా ఉంచడం, వసూలు చేసిన డబ్బులు తిరిగి వస్తాయని కొందరు నాయకులు ఎదరు చూడటం, ఈ దళారులు డబ్బులు ఇచ్చేందుకు సిద్ధంగా లేరని కొంత మంది నాయకులు గమించి, ఆ అఖిల పక్షం నుంచి వైదొలగడం లాంటి చర్యలు జరిగాయి. ఇప్పటి వరకు ఎంత మంది బాధితులకు ఎన్ని డబ్బులు వాపస్ చేశారని ప్రకటన చేయక పోవడం లాంటి చర్యలు అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఇంత వరకు ఆర్థిక సహాయం పూర్తిగా అందలేదు**
**- ముంజం హరీష్ తండ్రి ముంజం రవి అంబాలపూర్ గ్రామం**

ముంజం హరీష్ హరీష్ 2022 ఆగస్టు 27న ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్‌ఎఫ్‌సిఎల్ ఉద్యోగం కోసం 7లక్షల 20వేల రూపాయలు ఒక బ్రోకర్‌కు చెల్లించాడని, మూడు, నాలుగు నెలల తరువాత ఉద్యోగం లేదని, గేట్ పాస్ చెల్లదని ఫ్యాక్టరీ లోపలికి పోవడానికి నిరాకరించడం, సబ్ కాంట్రాక్టర్లు కొంత కాలం ఆగాలనడం, పైసలు పోయిన బాధ ఎటూ చూసిన ఉద్యోగం కోసం చేసిన అప్పులు ఏమి చేయాలో తెలియక తన కొడుకు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన చెందాడు. చనిపోయిన తరువాత రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కొందరు నాయకులు తన స్వగ్రామం వచ్చి యాజమాన్యం, కాంట్రాక్టర్‌తో మాట్లాడి 29లక్షల రూపాయలు మొత్తం ఇప్పిస్తానని చిన్న పిల్లల తల్లి తన కోడలుకు ఆర్‌ఎఫ్‌సిఎల్ ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పటి వరకు 14లక్షల రూపాయలు ఇప్పించారని





తెలిపారు. త్వరలో 15లక్షల రూపాయలు ఇప్పిస్తానన్న ఉద్యోగం ఇంత వరకు ఇప్పించలేదని బాధతో తెలిపారు. గోదావరిఖనికి చాలా సార్లు వచ్చామని, తమకు ఇస్తామన్న మరో 15లక్షల రూపాయలు, తమ కోడలుకు ఉద్యోగం తొందరగా ఇప్పించాలని కోరారు.

**ఇప్పటి వరకు ఎలాంటి సహాయం అందలేదు**
**- పరుగుల మందు త్రాగి బతికిన అపరాధి శ్రీనివాస్**

నాకు తండ్రి, తల్లి ఇద్దరు చనిపోయారు. ఏదో ఉద్యోగం వస్తే చిన్న కుటుంబం నాది జీవితం సాగుతుంది అని ఆశ పడ్డాను. అన్ని అప్పులు చేసి 8లక్షల 40వేల రూపాయలు ఇచ్చాను. ఒక ఆరు నెలలు కూడా గడవలేదు. అప్పటి వరకు చేసిన ఆ కాంట్రాక్ట్ ఉద్యోగం పోయింది. ఇద్దరు పిల్లలు ఒక బిడ్డ, ఒక కొడుకు. అన్ని అప్పులు అయ్యే వరకు ఏమీ అర్థం కాలేదు. అప్పుడు అందరూ బంధువులు ఎవరికి ఏమి సమాధానం చెప్పాలని బాధ పడుతున్నాను. ఆ సమయంలో ఆత్మహత్య ప్రయత్నం చేశాను. మళ్లీ బంధువులు కాపాడి బతికించారు. మళ్లీ మూడు లక్షల రూపాయలు అప్పు అయ్యింది. ఎప్పటికీ అయినా బంధువుల అప్పులు చెల్లించాలి కదా. ఇప్పటికీ ఏమి చేయాలో అర్థం కావడం లేదు. ఎవరూ కూడా ఒక్క పైసా సహాయం చేయలేదు. ఎమ్మెల్యే అంతకు ముందు నుండి బాగా తెలిసిన వారే కానీ ఎక్కడి నుంచి ఎలాంటి సహాయం అందడం లేదు. ఇలాంటి పరిస్థితి ఎవరికి రావద్దు. నా లాంటి వారు ఇంకా చాలా మంది బాధ పడుతున్న బాధితులు కూడా ఉన్నారు. మధ్యవర్తి మాటలు నమ్మి మోసపోయానని ఆవేదన చెందాడు.

